# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 21, మార్చి 2024 | 16 పేజీలు


## నామినేషన్ ప్రక్రియకు కట్టుదిట్టమైన ప్రణాళిక రూపొందించాలి



16లో...

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వరగ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు కట్టుదిట్టమైన ప్రణాళిక రూపొందించాలని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.



**రంజాన్ వేళలు**

ఇఫ్తార్ — సా॥ 06 : 33

సహర్ — ఉ॥ 05 : 05

## గంజాయి మత్తులో యువత

**ప్రశ్నార్థకంగా మారుతున్న యువత భవిష్యత్తు**

**నియంత్రణలో అధికారుల వైఫల్యం**



2లో..

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త: విద్యార్థులు యుక్త వయస్సులో విద్యాబుద్దులు నేర్చుకుని ఉన్నత విద్య, ఉద్యోగాలు సాధించాల్సిన యువత గంజాయికి అలవాటుపడి తమ బంగారు భవితను చేజేతుల నాశనం చేసుకుంటున్నారు. తమ పిల్లలు ఉన్నత చదువులు చదివి ఎదిగి కుటుంబానికి మంచిపేరు తెస్తారని తల్లిదండ్రులు కలలు కంటుంటే యువత మాత్రం అందుకు విరుద్దంగా వ్యవహరిస్తున్నారు. గంజాయి మత్తులో పడి గాడి తప్పుతున్న యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు.

## ప్రభుత్వ భూములు యథేచ్ఛగా కబ్జా



**- ప్రభుత్వ భూములను అమ్ముతున్న వైనం**

**- నకిలీ పాసు బుక్కులు, ప్రొసిడింగ్‌లతో ఆన్‌లైన్‌లోకి**

**- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు**

చందుర్తి, ప్రభాతవార్త: చందుర్తిమండల కేంద్రంలో 176 సర్వే నెంబర్‌లో విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నాయి. ఊరికి దూరంగా అటవీ ప్రాంతాన్ని ఆనుకొని ఈ భూములు ఉండటంతో చందుర్తి, మల్యాల గ్రామాలకుచెందిన కొంత మంది భూములను చదును చేసి వ్యవసాయాన్ని చేస్తున్నారు.

2లో..

## పార్లమెంటరీ ప్రజాస్వామ్యం వట్టి బూటకం

**హిందూ మతోన్మాదాన్ని నిరంకుశత్వానికి వ్యతిరేకంగా.. ప్రజలు చైతన్యవంతులు కావాలి**

**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ప్రజాస్వామ్య ముసుగులో దగాకోరు పార్లమెంట్ ఎన్నికలను 18వ సారి జరుపుకోవడానికి హిందూత్వ పాసిస్టు ప్రమాదం నుండి దేశాన్ని, దేశ ప్రజలను కాపాడండి. భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పునరోద్దరించండి, ప్రజల విప్లవ రాజ్యాధికారాన్ని స్థాపించండి అంటూ పార్లమెంట్ ఎన్నికలను ప్రజలు బహిష్కరించాలంటూ భారత కమ్యూనిస్టు (మావోయిస్టు) పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ బుధవారం పత్రికలకు (మీడియాకు) పంపిన సుధీర్ఘ లేఖలో పేర్కొన్నారు.

2లో..



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

తెలంగాణ రాష్ట్ర కమిటీ

## పిచ్చుకలను అందరూ సంరక్షించాలి



2లో..

**- వాటిని కాపాడుకుంటేనే మానవ మనగడ**

**- వాతావరణం బాగుంటుంది**

**- పిచ్చుకులకు సేవ చేస్తే దేవుళ్లకు చేసినట్లే**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్,ప్రభాతవార్త: కాలానుగుణంగా వాతావరణంలో వస్తున్న మార్పులతో పిచ్చుకలు రోజురోజుకు అంతరించిపోతున్నాయని, వాటిని అందరం కలిసి సంరక్షించుకుందామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు.

# గంజాయి మత్తులో యువత

**మొదటి పేజి తురువాయి..**

గతంలో సిగరేట్లు, మద్యం సేవించడం ఫ్యాషన్‌గా ఫీల్ అయ్యేవారు. కానీ ఇప్పుడున్న వాటన్నింటిని అధిగమించి గంజాయికి అలవాటుపడి భవిష్యత్తును ప్రశ్నార్ధకంగా మార్చుకుంటున్నారు. గంజాయి మత్తులో ఏం చేస్తునా న్నమో తెలియని పరిస్థితుల్లో ఇప్పుడు యువత ఉంది. గంజాయి డ్రగ్స్ లాంటి మత్తు పదార్ధాలను నిర్మూలించాలని సంబంధిత శాఖల అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. కానీ గ్రామాల్లో మత్తుకు బానిసైన యువత ఎవరు చెప్పినా వినే రీతిలో లేరు వారి పంతాలు నెగ్గించుకునేందుకు ఎంతకైనా తెగిస్తున్నారు. పై చదువుల కోసం పల్లెలు వదిలి పట్టణాలకు వెళ్లిన యువత అక్కడ మత్తు పదార్ధాలకు బానిస అవుతున్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతోపాటు పరిధి గ్రామాల్లో యువత గ్రామ శివారు ప్రాంతాలు, మామిడితోటలు అనువైన స్థావరాలను ఎన్నుకొని గంజాయితో ఎంజాయ్ చేస్తున్నారు. గంజాయి మత్తులో ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ మితిమీరిన వేగంతో వెళ్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. గంజాయి మత్తుకు అలవాటుపడిన యువత మత్తులో సైకోలుగా మారుతున్నారు. విద్యార్ధులు సైతం సిగరేట్లతో పాటు గంజాయికి అలవాటుపడుతూ వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. సైకోలుగా మారుతున్న యువకులను చూచి తల్లిదండ్రులు కొడుకుల ప్రవర్తనను గమనించి ఏం చేయాలో తెలియక మనోవేదనకు గురవుతున్నారు. గంజాయిని సేవించి మత్తులో ఉన్న యువకులు వారు చేసే అల్లర్లు అంతా ఇంత కాదు అధికారుల దృష్టి సారించి పొరుగు జిల్లాలు, రాష్ట్రాల నుంచి చాపకింద నీరులా గ్రామీణ ప్రాంతాలకు రవాణా అవుతున్న గంజాయిని మత్తు పదార్ధాలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

**ఆందోళనలో తల్లిదండ్రులు..** సాధారణంగానే యుక్త వయస్సు పిల్లలో ఆలోచనలు స్థిరంగా ఉండవు. వాళ్లకు ప్రతిది ఒక ప్రయోగమే అది మంచి చేస్తుందా? జీవితానికి చెడు తలపెడుతుందా? అన్న ఆలోచన చేయలేరు. మనిషి ప్రవర్తననను ఉగ్రంగా మార్చే గంజాయి మత్తు అన్ని వయస్సుల వారిని తన గుప్పెట్లోకి లాక్కుంటుంది. ఈ మాయదారి మత్తు చేతికి అన్ని వయస్సుల వారిని తన గుప్పెట్లోకి లాక్కుంటుంది. ఈ మాయదారి మత్తు చేతికి పాఠశాల, కళాశాల విద్యార్తులు సైతం చిక్కుతూ ఉండడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. బంగారు భవిష్యత్తు కోసం శ్రమించాల్సిన యువకులు తెలియని ఆనందం అంటూ గంజాయిని గుప్పుమనిపిస్తున్నారు.

**గంజాయి వాడకంలో టీనేజ్ పిల్లలే అధికం ...** గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి వాడకంలో టీనేజ్ యువతనే అధికంగా బానిసలు అవుతున్నారు. ఉపాధి నిమిత్తం ఇంటిపెద్ద పొరుగు దేశాలకు వలస వెళ్లడంతో ఇంట్లోని ఆర్ధిక లావాదేవిలు అంతా యువత చేతిలోకి వెళ్లిపోతుంది. దీంతో ఇంటి అవసరాలతో పాటు తమ అవసరాలకు డబ్బులను వాడుకున్న నిరక్షరాసులైన తల్లిదండ్రులకు తెలిసిన రావడం లేదు. దీంతో యువత తమ చేతిలో డబ్బు ఉండడంతో వ్యసనాలకు బానిసై గంజాయి మత్తుకు అలవాటుపడుతున్నారు.

**నియంత్రణలో అధికారుల వైఫల్యం..** గంజాయి అక్రమ రవాణా నియంత్రణలో అధికార యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందింది. ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన గంజాయి ఇప్పుడు పల్లెల్లో సైతం విచ్చలవిడిగా దొరుకుతుంది. పత్రికల్లో కథనాలు వస్తే తప్ప అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు సైతం మండలంలో జోరుగా వినిపిస్తున్నాయి. మత్తు పదార్ధాలు వాడకం వల్ల జరిగే అనర్ధాల గురించి యువతలో అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. పాఠశాల కళాశాలస్థాయిలోనే విద్యార్ధులకు గంజాయి వాడకం వల్ల కలిగే అనర్ధాల గురించి అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. పాఠశాల కళాశాల స్థాయిలోనే విద్యార్ధులకు గంజాయి వాడకం వల్ల కలిగే అనర్ధాల గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పిచ్చుకలను అందరూ సంరక్షించాలి



**మొదటి పేజి తురువాయి..**

బుధవారం ప్రపంచ పిచ్చుకల దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ ఫిలిం భవన్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. విద్యార్ధులు తమ తమ ఇండ్లలోకి వచ్చే పిచ్చుకలను కాపాడాలని పేర్కొన్నారు. ఎండాకాలం నేపథ్యంలో వాటికి గూడు తయారు చేసి మంచినీళ్ల అందుబాటులో ఉంచాలని సూచించారు. వాటిని సంరక్షించుకుంటేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని తెలిపారు. పిచ్చుకలను సేవ చేస్తే దేవుళ్లకు సేవ చేసినట్లేనని పేర్కొన్నారు. పక్షులతోనే మన చుట్టూ ఉన్న వాతావరణం బాగుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా రైటర్ కుశ్వంత్ సింగ్ ఘటనను ఉదాహరించారు. ఆయన పిచ్చుకల సంరక్షణ తీసుకున్న చర్యలను పాఠశాలల్లో విద్యార్ధులకు క్లాస్‌లు ఏర్పాటు చేసి వివరించాలని కలెక్టర్ సూచించారు. పిచ్చుకలు, చిన్న చిన్న జంతువులను అందరం కలిసి కాపాడుకోవాలని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. ఇండ్లలో పిచ్చుకలను కాపాడుకునేందుకు గూడు ఏర్పాటు చేసి వాటర్ సదుపాయం కల్పించాలని సూచించారు. చిన్నపిల్లల లాగా వాటిని చూసుకోవాలని, తద్వారా అవి మనల్ని కాపాడతాయని పేర్కొన్నారు. డిఎఫ్ఓ బాలామణి, డీఈఓ జనార్ధన్‌రావు మాట్లాడుతూ.. పిచ్చుకల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పర్యావరణ సంరక్షణకు పిచ్చుకలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. వాతావరణ సమతుల్యం కాపాడుతాయని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్ధులకు పిచ్చుకల గూడు ఏర్పాటు చేయడం, ఆహారం, నీటి సౌకర్యం కల్పించే అంశంతో పాటు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వీటిని కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. చాలా బాగా తాయరు చేశారని విద్యార్ధులను అభినందించారు. ఇందులో ప్రతిభ చూపిన వారికి కలెక్టర్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి చాడ జైపాల్ రెడ్డి, సెక్టోరల్ అధికారి అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి మధుసూదనాచారి, న్యాయ నిర్ణేతలు గాజుల రవీందర్, సరిత, కెఎస్ అనంతచార్య, లక్ష్మణ్, అశోక్ రెడ్డి, జీవశాస్త్ర, ఫిజికల్ సైన్స్ ఫోరం ప్రతినిధులు వీ.ఆంజనేయులు, గంగారాం, ఎం.శ్రీనివాస్ దామోదర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు యథేచ్ఛగా కబ్జా

**మొదటి పేజి తురువాయి..**

తమ వ్యవసాయ భూమి పక్కన ప్రభుత్వ భూమి ఉండటంతో అట్టి భూమిని కలిపి సాగు చేస్తున్నారు. అటవీ ప్రాంతంలో హనుమాన్ ఆలయం పక్కన పెద్ద ఎత్తున ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్లు చందుర్తి గ్రామస్తులు తెలిపారు. మల్యాల, చందుర్తి రెవెన్యూ సరిహద్దులను కలుపుకొని ప్రభుత్వ భూమి ఉండటంతో ఎవరికీ తోచిన విధంగా వారు భూమిని ఆక్రమించుకొని సాగు చేస్తున్నారు. కొంత మంది ఏకంగా ప్రభుత్వ భూమిలో ఉన్న చెట్లను తీసివేసి చదును చేసి ఆక్రమించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి ప్రవేశ పెట్టడంతో అంతకు ముందు విఆర్‌ఓలను, రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకొని పహానీలో తమ పేర్లు నమోదు చేసుకొని పట్టాదారు పాస్ పుస్తకాలను పొందారు. కొంత మంది పదవీ విరమణ పొందిన అధికారుల పేరున ప్రొసిడింగ్ పత్రాలను సంపాదించి, ఆన్‌లైన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వ భూములను ఆన్‌లైన్‌లోకి రాకుండా ప్రభుత్వం అడ్డుకోవడంతో ప్రస్తుతం ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారు ప్రొసిడింగ్ పత్రాలపైనే ఆధారపడి ఉన్నారు. భూముల ధరలకు రెక్కలు రావడంతో కొంత మంది ఆక్రమించుకున్న భూములను ఇతరులకు విక్రయించేందుకు ఒప్పందాలు కూడా చేసుకున్నట్లు తెలుస్తుంది. ఇది ఇలా ఉండగా, మండల కేంద్రంలో 779 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూమి ఎకరం 14గుంటలు ఉండగా అట్టి భూములు కూడా పక్క భూమి వారు కబ్జా చేసి తమ భూమిలో కలుపుకున్నారు. మండలంలో బండపల్లి, సనుగుల, తిమ్మాపూర్, రామన్నపేట, నర్సింగాపూర్, మల్యాల గ్రామాలకు కూడా కొంత మంది ప్రభుత్వ భూములను ఆక్రమించి, సాగు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా, ఫారెస్ట్ భూములను అటవీ శాఖ సిబ్బందిని మచ్చిక చేసుకొని యంత్రాల ద్వారా చెట్లను తొలగించి, భూములను సాగు చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకొని,



స్వాధీనం చేసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు : తహశీల్దార్ శ్రీనివాస్**



చందుర్తి మండలంలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే చర్యలు తీసుకుంటామని చందుర్తి తహశీల్దార్ సిహెచ్.శ్రీనివాస్ హెచ్చరించారు. మండల కేంద్రంలో 176 సర్వే నెంబర్‌లో 477 ఎకరాల 11గుంటల బప్రభుత్వ భూమి ఉందని, ఇందులో కొంత మందికి అధికారికంగా పట్టాలు ఇవ్వడం జరిగిందని, మిగతా భూమి ప్రభుత్వ పరిధిలో ఉందని అన్నారు. ఎవరైనా అక్రమంగా భూమిని సాగు చేస్తే స్వాధీనం చేసుకొని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పార్లమెంటరీ ప్రజాస్వామ్యం వట్టి బూటకం

**మొదటి పేజి తురువాయి..**

ఈ లేఖ పూర్తి వివరాల్లోకి వెళ్తే రేపు జరగబోయే 18వ లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను 2024 ఏప్రిల్ నుండి జూన్ వరకు జరగనున్నాయన్నారు. అటు కేంద్రంలోను, ఇటు రాష్ట్రాలలోను తమ గెలుపు కోసం అధికార పార్టీలతో సహా, ప్రతిపక్ష పార్టీలన్ని ప్రజలను మళ్లి మళ్లి మోసగించడానికి వారి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయని, 2023 నవంబర్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో పాలక పార్టీలన్ని, ఓట్లకోసం వేల కోట్ల డబ్బును, మద్యంను పంచిపెట్టిన తాజా పరిస్థితులు ప్రజలందరికి తెలిసిందేనని, అదే తరహాలో రేపు జరగబోయే లోకసభ ఎన్నికల్లో అధికారం చేపట్టడానికి ధనబలం, కండబలం, కుల, మధ్యం, మత, రాజకీయాలతో నాయకులు సిద్దమయ్యారని, దళారి నిరంకుశ, పెట్టుబడి దారి భూస్వామ్య పాలక వర్గాల ముఠాలు, కులతత్వ, మతతత్వ ప్రాంతీయ రాజకీయాలతో పార్లమెంట్ వ్యవస్థను భ్రష్టుపట్టించారని, మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో తీవ్రంగా దుయ్యబట్టారు. పార్లమెంట్ అసెంబ్లీలు నామమాత్రమేనని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అనేది వట్టి బూటకం అని, విదేశీ, స్వదేశీ కార్పోరేట్లకు, ప్రజాస్వామ్యవాదులకు సేవకులుగా పనిచేయడానికి పాలకవర్గాల ముఠాలు అధికారం కోసం బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఏ, కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటములు పోటీ పడుతున్నాయే తప్ప... ప్రజల ప్రయోజనాల కోసం ఎంతమాత్రం కాదని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం అధికారంలో కొనసాగుతున్న బిజెపి 2019లో జరిగిన 17వ లోక్‌సభ ఎన్నికల ముందు కుట్రపూరితంగా పుల్వామా దాడిని సృష్టించి, హిందూ మతాన్మోద, జాతీయోన్మాదాన్ని, యుద్దోన్మాదాన్ని, రెచ్చగొట్టి ప్రజల ఓట్లను దండుకున్నదని, ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిలు ఈసారి మరిన్ని కుట్ర పూరిత పన్నాగాలు పన్నుతున్నారని జగన్ తన లేఖలో ఆరోపించారు. 10ఏండ్ల మోది పరిపాలనలో మధ్యయుగాలనాటి ఫ్యూడల్ నిరంకుత్వంలోని పాసిజాన్ని దేశాన్ని సంక్షోభంలోకి నెట్టారని, ప్రజాస్వామ్యవాదుల, భూస్వామ వర్గాల, దేశ, విదేశీ కార్పోరేట్ల ప్రయోజనాల కోసం, మోది పాలన సాగుతున్నదని జగన్ తన లేఖలో తీవ్రంగా ఆరోపించారు. మన దేశ సంపద, గనులు, అడువులు, భూములు, వ్యవసాయ ం, విద్య, వైద్యం, విమానశ్రయాలు, ఓడరేవులతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను సరుకులుగా కారుచౌకగా అమ్మేస్తున్నారని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో పేర్కొన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు మూతపడడం వలన లక్షలాది మంది శ్రామికులు ఉపాధి కోల్పోయారని, విఆర్‌ఎస్ పేరుతో 27లక్షల ఉద్యోగాలు తొలగించారని జగన్ తన లేఖలో దుయ్యబట్టారు. పేదరికం దేశంలో 70శాతానికి, నిరుద్యోగం కోట్లలో పెరిగిపోయిందని, పౌష్టికాహారం దొరకని, కొనుగోలు శక్తిలేని 70 శాతం మంది పేదలు దారిద్రరేఖకు దిగువన జీవిస్తున్నారని ఆయన లేఖలో పేర్కొన్నారు. బిజెపిని ఓడించడానికి హిందూ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యాన్ని అడ్డుకునే పథకం ఇండియా కూటమికి లేదని, ప్రజాస్వామ్య వాదులకు, కార్పోరేట్లకు, పాదసేవ చేయడానికి, ప్రపంచ పోటీ మార్కెట్‌లో దేశాన్ని అమ్మివేయడానికి 5ఏళ్ల అధికారం కోసం పాలక ముఠాల మధ్య కొట్లాడుకోవడం తప్ప వీరి వలను భారత ప్రజలకు ఒరిగింది లేదని, పార్లమెంట్ పార్టీలన్ని నిజమైన ప్రజాస్వామ్యానికి స్వాలంభనకు, సార్వభౌమత్వానికి పూర్తి వ్యతిరేకమైనవని, పీడిత ప్రజలపై దుర్మార్గపు పాలన కొనసాగించడంలో ఈపార్టీల మధ్య పెద్ద తేడా ఏమి ఉండబోదని మావోయిస్టు రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ తన సుదీర్ఘ లేఖలో తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ సమయంలో దేశ ప్రజలకు ప్రత్యామ్నాయంగా రాజ్యాధికారం కావాలని, ప్రజల రాజ్యాధికరాన్ని సాధించుకోవడానికి నూతన ప్రజాస్వామిక విప్లవంలో ప్రజలందరు భాగస్వాములు కావాలని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో ప్రజలకు పిలుపునిచ్చారు.



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ



# విద్యుత్ షాక్ తో రైతు మృతి



**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో గుండారం రాజయ్య అనే రైతు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. గుండారం రాజయ్య చనిపోవడంతో బంధువులు సంఘటన స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. బంధువులు విలపించిన తీరు గ్రామస్థులను కన్నీరు పెట్టించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... బుధవారం ఉదయం తన కౌలు చేసే పొలానికి నీళ్ళు పెట్టడానికి వెళ్ళేదారిలో ప్రమాదవశాత్తు రాత్రి సమయంలో గాలికి తెగి పడిన విద్యుత్ తీగలను గమనించక పోవడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై చనిపోయినట్లు తెలిపారు. తెల్లవారుజామున గుండారం రాజయ్య అనే రైతు కావున చేసే పొలానికి నీళ్ళు పెట్టపోయి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కు గురై చనిపోయినట్లు తెలిపారు. తెల్లవారుజామున గుండారం రాజయ్య అనే రైతు కావున చేసే పొలానికి నీళ్ళు పెట్టపోయి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మృతి చెందారని, కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు. మండలంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కావడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. రైతులు పొలాల వద్దకు పోయేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని అధికారులు కోరుచున్నారు. ఈ సంఘటనానికి సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ అశోక్ రెడ్డి, కరెంటు విద్యుత్ ఏఈ మోహన్ నాయక్ లు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో ఓటింగ్ అవగాహన




**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రంలో బుధవారం సీనియర్ సిటిజెన్స్ కు ఓటింగ్ అవగాహన కల్పించారు.సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా 85 ఏళ్లు నిండిన వయోధికులకు ఇంటి నుంచే ఓటింగ్ సౌకర్యం ఉందని,100 శాతం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఇంటి నుంచే ఓటు కార్యక్రమంను పకడ్బందీగా అమలు చేసిన విషయాన్ని వివరించారు.100 శాతం ఓటింగ్ వేయాలని ఎలాంటి ప్రలోబాలు లేకుండా భయం లేకుండా భేధ బావం లేకుండా ఓటు వేయాలని ఓటు ఓటర్ వజ్రాయుధమని,ఓటు విలువను గుర్తించుకొని ప్రతి ఒక్కరు ఓటు వేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెలుముల ప్రకాష్‌రావు,ఉపాధ్యాక్షులు బొల్లం విజయ్,ఎండి యాకూబ్,కౌన్సిలింగ్ అధికారి పి.హన్మంత్‌రెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.అశోక్‌రావు,మహిళ కార్యదర్శి బి.కరుణ,ఉమ్మడి జిల్లా విద్యార్థి జెఎసి అధ్యక్షుడు దోనూరి భూమాచారి,విద్యార్థి జెఎసి ప్రతినిధులు,సీనియర్ సిటిజెన్లు పాల్గొన్నారు.

=

## శ్రీ లక్ష్మి గణేష్ మందిరంలో పూజలు



**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :**

స్థానిక కరీంనగర్ రోడ్డులోని శ్రీలక్ష్మి గణేష్ మందిరంలో హంపి విరూపాక్షి విద్యారణ్య భారతీ స్వామి వారి ఆదేశానుసారం,ప్రముఖ జ్యోతిష్య పౌరాణిక వేద పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక గారిచే,యంత్ర స్థాపన,మూషికమూర్తి,స్థాపన,మూల మంత్ర హవనం,బలి హరణం,పూర్ణాహుతి, అవబృత స్నానం,మంగళ హారతి,మంత్రపుష్పం,మహాధాశీర్వచనం,అన్నప్రసాదంతో కార్యక్రమాలు ముగిసాయి.ఈనాటి కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కోటగిరి శ్రవణ్‌కుమార్,జిల్లా ప్రభాకర్,యాదగిరి మారుతిరావు,పల్లెర్ల కిషన్,సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం,ట్రస్టు సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## బైక్ దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్



**తంగళ్ళపల్లి, మార్చి 19, ప్రభాతవార్త:-**

తంగళ్ళపల్లి మండలంలోని ఒగులాపూర్ గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా జాతరకు వచ్చిన సిరిసిల్లలోని ఇంద్రానగర్ కాలనీకి చెందిన పెంట శ్రీనివాస్ తన యొక్క ద్విచక్ర వాహనం స్పెండర్ ప్రోను పార్కు చేసి రాత్రిపూట నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తన బైక్ దొంగతనం చేసినారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్న తంగళ్ళపల్లి ఎస్సై డి. సుధాకర్ వాహనాల తనిఖీలు చేస్తూ ద్విచక్ర వాహనంను దొంగతనం చేసిన మండేపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అల్లేపు. నవీన్‌ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు మరియు నేరస్తుని నుండి దొంగలించబడిన ద్విచక్ర వాహనంను స్వాధీనపరచుకున్నట్టు ఆయన తెలియజేశారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా ఎల్లమ్మ తల్లి మునిరాజుల కళ్యాణ మహోత్సవం



**జూలపల్లి,ప్రభాతవార్త :**

జూలపల్లి,అబ్బాపూర్ గ్రామాలలో గుంటి,నిట్టు వారి కుటుంబ,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లి మునిరాజుల కళ్యాణమును ఒగ్గు,కచ్చు పూజారులు ఘనంగా నిర్వహించారు. తరతరాల నుంచి వస్తున్న ఆచార సంప్రదాయాల కనుగుణంగా ఈ కళ్యాణం నిర్వహిస్తాన్నమని కమిటీ సభ్యులు తెలియజేశారు. మాజీ గ్రామ సర్పంచ్ నర్సింగ్ యాదవ్,కొమ్మ పోశాలు,గుంటి ఐలయ్య,గుంటి శంకర్, కొమురయ్య, అంజయ్య, రాములు, గుంటి అయిలయ్య,అశోక్,శంకర్,పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## బేకరీ ప్రారంభించి వైస్ ఎంపిపి ని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే దాసరి



**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రమేష్ బేకరీ టీ, టిఫిన్ సెంటర్‌ని పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి ప్రారంభించిన అనంతరం వైస్ ఎంపిపి జీల తిరుపతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ.... పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని, పార్టీ పూర్వ వైభవం కోసం కార్యకర్తలు కృషి చేయాలని, అదే విధంగా పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులను గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జీల తిరుపతి, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఆర్ల శ్రీనివాస్ రెడ్డి, మార్క రమేష్, మార్క రవి, ఓదెల మల్లన్న ఆలయ కమిటి డైరెక్టర్లు డాక్టర్ సతీష్, చింతం వెంకటస్వామి, చింతం మొగిళి కుమార్, శ్యామ్ పాల్గొన్నారు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**మాల్లపూర్, మార్చి 20, ప్రభాతవార్త:-**

20 మండలంలోని రాఘవ పేట్ గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, నిజామాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జాజిరెడ్డి గోవర్ధణ్ కోరుట్ల ఎమ్మెల్యే డా॥ సంజయ్ కల్వకుంట్ల జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డితో పాటు కోరుట్ల నియోజకవర్గ నాయకులు ప్రజాప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

**ఫారం నం. URC-2**

**చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించి ప్రకటన ఇచ్చే నోటీస్**

(కంపెనీల (రిజిస్టర్‌కు అధీకృతమైన) నిబంధనలు 2014 యొక్క కంపెనీల చట్టం, 2013 మరియు నిబంధన 4(1) యొక్క సెక్షన్ 374 (బి)ను అనుసరించి)

1. ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా కంపెనీల చట్టం, 2013 యొక్క 366 సెక్షన్ యొక్క సబ్-సెక్షన్(2) అనుసరించి సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ మనేసార్ వద్ద దట్ సంధ్యా కన్‌స్ట్రక్షన్స్, ఒక భాగస్వామ్య సంస్థ కంపెనీల చట్టం 2013 యొక్క ఛాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద, షేర్స్‌చే లిమిటెడ్ కంపెనీగా రిజిస్టర్ చేసుకోవచ్చు కనుక రిజిస్ట్రార్‌కు దరఖాస్తు పెట్టబడినది.
2. కంపెనీ యొక్క ప్రధాన ఉద్దేశ్యాలు క్రింది విధంగా: రైల్వే ట్రాక్‌ల నిర్మాణం మరియు నిర్వహణ మరియు రైలు వంతెనలు, రోడ్ల నిర్మాణం, మరియు రైల్వే మౌళిక సదుపాయాలు.
3. ప్రతిపాదిత కంపెనీ యొక్క ఆర్టికిల్స్ ఆఫ్ అసోసియేషన్ మరియు డ్రాఫ్ట్ మెమొరాండం యొక్క కాపీ ఇం.నం. 21-6-18, గౌతమీనగర్, ఫెర్టిలైజర్ సిటీ, రామగుండం 505210, జిల్లా: పెద్దపల్లి, తెలంగాణ వద్ద కార్యాలయంలో తనిఖీ చేయించవచ్చును.
4. ఇందుమూలముగా ప్రకటనలో తెలియచేయునది ఏమనగా, ఈ దరఖాస్తుకు సంబంధించి ఎవరైనా వ్యక్తి దరఖాస్తుకు అభ్యంతరం తెలియచేయదలచిన వారు వారి అభ్యంతరాన్ని రాతపూర్వకంగా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (CRC) ప్లాట్ నం. 6,7 & 8, బేస్‌మెంట్, IICA క్యాంపస్, సెక్టార్-5, IMT-మనేసార్, గుర్‌గావ్, హర్యానా వద్దకు ఈ నోటీస్ ప్రచురింపబడిన తేదీ నుండి ఇరవై ఒక్క రోజులలో పంపించవలెను. కంపెనీ యొక్క దాని రిజిస్టర్డ్ కార్యాలయం వద్దకు ఒక కాపీ పంపించవలెను.

ఈ 20వ రోజు యొక్క మార్చి 2024 తేదీతో

దరఖాస్తుదారుల పేరు(లు)

1. జి. రాజేశం
2. జి. అంబిక

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎంపిపి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
ఇల్లందకుంట మండలంలోని బూజునూరు గ్రామానికి చెందిన ఎడ్ల వెంకట రెడ్డి ఇటీవల మృతి చెందగా బుధవారం మృతుని కుటుంబాన్ని ఇల్లందకుంట ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి కుమారులైన శివోత్తమ రెడ్డి



కృష్ణారెడ్డి లను ఓదార్చి మనోధైర్యంగా ఉండమని చెప్పి రూ. 5వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పున్నం బుచ్చి రాజిరెడ్డి, ఎక్కటి మధుసూదన్ రెడ్డి, పున్నం వెంకటేశ్వర్ రెడ్డి, తేడ్ల బాబు, సరిగొమ్ముల స్వామి, బుషావేణి మల్లయ్య, ఐరెడ్డి రాజు, బూర్గుల ఐలు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త

**రాయకల్, మేడిపల్లి, కథలాపూర్**

## ట్రాక్టర్ డ్రైవర్లకు, ఓనర్లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన

**కమలాపూర్, ప్రభాత వార్త:**
కమలాపూర్ మండలంలోని ట్రాక్టర్ ఓనర్లు, డ్రైవర్లతో కమలాపూర్ సిఐ హరికృష్ణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాక్టర్ కు సంబంధించి అన్ని పత్రాలు కలిగి ఉండాలని సిఐ సూచించారు. ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని ట్రాక్టర్ డ్రైవర్లకు, ఓనర్లకు సిఐ తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ హరికృష్ణ, పోలీస్ సిబ్బంది, మండలంలోని 50 మంది ట్రాక్టర్ డ్రైవర్లు, ఓనర్లు పాల్గొన్నారు.

## ఈటలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లీడర్లు



**కమలాపూర్, ప్రభాత వార్త:**
మాజీ మంత్రి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజ్‌గిరి బిజెపి ఎంపి అభ్యర్థి ఈటల రాజేందర్ 60వ జన్మదినం సందర్భంగా శామీర్‌పేట్ లోని ఈటల నివాసంలో బిజెపి కమలాపూర్ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి, మండల ఎస్‌సి మోర్చా అధ్యక్షులు ఇనుగాల రత్నాకర్, శక్తి కేంద్ర ఇంచార్జీ బూర కరుణాకర్ పోలీంగ్ బూత్ అధ్యక్షులు పెండ్యాల తిరుపతి రెడ్డి, జక్కుల రమేష్, దేశిని రజనీకాంత్, కురిమిళ్ళ సంతోష్, ప్రశాంత్, నాగ్ ఈటల రాజేందర్ ను కలిసి వారిని శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండలం బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైలు నుండి ప్రమాదవశాత్తు కిందపడి తీవ్ర గాయాలు ఎంజీఎం కు తరలింపు

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలంలోని భీంపల్లి గ్రామ శివారులోని 16వ నెంబర్ క్యాబిన్ దగ్గరలో బుధవారం సాయంత్రం కాజిపేట్ వైపు నుండి జమ్మికుంట వైపు వెళ్ళే మార్గంలో గుర్తు తెలియని రైలు నుండి 25 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి రైలు నుండి ప్రమాదవశాత్తు కిందపడడంతో తలకి తీవ్ర గాయాలు అయ్యాయి. బాధితుడిని కమలాపూర్ 108 సిబ్బంది ఈఎంటి ఉపేందర్, పైలట్ కేదారి ప్రథమ చికిత్స అందించి వరంగల్ ఎంజీఎం హస్పటల్‌కి తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని కాపాడిన ఓడితల ప్రణవ్..



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
హుజురాబాద్ మండలం తమ్మనపల్లి గ్రామ సమీపంలో బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిరువ్యాపారి దక్షణమూర్తిని అటుగా వెళ్తున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ తన కారును ఆపుకుని, గాయపడిన దక్షణమూర్తిని తన కారులో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి వెళ్లి దగ్గర ఉండి వైద్యులతో మెరుగైన వైద్య సేవలు అందింపజేసారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికంగా కొంత సొమ్మును అందించి, మానవత్వాన్ని చాటుకున్నారు.

## శ్రీసీతారామచంద్రస్వామి హుండీ ఆదాయం రూ. 4లక్షల 4వేల 4వందల 34 రూపాయలు



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం లెక్కింపును ఇల్లందకుంట శ్రీసీతారామ చంద్రస్వామి దేవాలయంలో బుధవారం చేపట్టగా 13 హుండీల ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం రూ. రూ. 4లక్షల 4వేల 4వందల 34 రూపాయలు సమకూ రింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ పరిశీలకులు పి. సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీరామ సేవా సమితి వారిచే నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణధికారి కందుల సుధాకర్, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం వల్బాపూర్ గ్రామంలో బుధవారం మాజీ మంత్రి ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు మారముల్ల కొమురయ్య, దొమ్మటి రాజమల్లు, మహేందర్, నామని విజేందర్, ఎట్టపు మహేష్, పోషాలు, పల్లెవెన కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## భూ లక్ష్మి - మహా లక్ష్మి, బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ప్రణవ్



**కమలాపూర్, ప్రభాత వార్త:**
కమలాపూర్ మండలం గుంటూర్ పల్లి (దేశరాజ్‌పల్లి) గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి, భూలక్ష్మి - మహాలక్ష్మి, బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ హజరయ్యారు. ఈ భూ లక్ష్మి - మహలక్ష్మి, బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ప్రణవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహాల ఖర్చుల నిమిత్తం 25వేల రూపాయల విరాళం అందజేశారు. గుంటూరుపల్లి, పిట్టల పల్లి గ్రామాలకు చెందిన గ్రామస్థులు వొడితల ప్రణవ్ కు గ్రామాల సమస్యలను విన్నవించుకున్నారు. తమ గ్రామాలకు వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తారు రోడ్డు, బ్రిడ్జీ, బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని గ్రామస్థులు ప్రణవ్‌ను కోరారు. గ్రామస్థుల సమస్యలు విన్న ప్రణవ్ స్పందించి పార్లమెంట్ ఎన్నికల తర్వాత మీ గ్రామాలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. భూ లక్ష్మి - మహాలక్ష్మి, బొడ్రాయి పూజా కార్యక్రమంలో గుంటూరుపల్లి గ్రామస్థులు సురేష్, శ్రీను, అరవింద్, సుబ్బారావు, సుధాకర్ తో పాటు కమలాపూర్ మండలం కాంగ్రెస్ నాయకులు చరణ్ పటేల్, తౌటం రవీందర్, దేశిని ఐలయ్య, వంశీ, తిరుపతి గౌడ్, మాట్ల రవీందర్‌తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా నవగ్రహ, నాగదేవత పదవ వార్షికోత్సవ వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో శ్రీ రామకృష్ణ పర మహంస దేవాలయం నందు నవగ్రహ విగ్రహ, నాగదేవత ప్రతిష్టాపన పదవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గూడూరు గ్రామంలోని శ్రీ రామకృష్ణ పరమహంస దేవాలయం నందు గత పది సంవత్సరాల క్రితం నవగ్రహ, నాగదేవత, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టారు. కాగా బుధవారం నవగ్రహ, నాగదేవత పదవ వార్షికోత్సవ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. గణపతి పూజ, పుణ్యా:హచనం, దీక్షాధారణ, అంకురారోహణం, యోగశాల ప్రవేశం, నవగ్రహ వాస్తు, యోగిని, క్షేత్రపాలక సర్వతోభద్ర మండపారాధనలు, మూల మంత్ర హోమాలు, జలాధివాసం హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవతా మూర్తుల ఆశీస్సులు పొందారు. అనంతరం దేవాలయ ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురువులు భక్తరాజ వీరస్వామి, శిష్యులు మార్కండేయ స్వామి, లక్ష్మీదేవి, రామదాసు, కృష్ణదాసు, శివదాసు, నరేందర్, దాసు, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నృసింహాలయంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**ధర్మపురి,ప్రభాతవార్త :**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహస్వామి దేవాలయంలో బుధవారం బ్రహ్మోత్సవాలను వైభవంగా ప్రారంభించారు. ఉదయం వేళలో దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు ఉదయం వేళలో యజ్ఞాచార్యులు, కందాల పురుషోత్తం చారి ఇంటికి వెళ్లి మంగళ వాయిద్యాలతో ఆయనను ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీంధర్‌లు ఆలయ అర్చకులకు దీక్ష వస్త్రాలను అందజేశారు. తదుపరి దేవాలయంలో అర్చకులు కలశపూజ, విశ్వక్సేన, వాసుదేవ, పుణ్యావచనం, కలశ స్తాపన అంకురార్పణ, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మోత్స వాల్లో భాగంగా గురువారం నిర్వహించనున్న శ్రీ స్వామివారి కళ్యాణోత్సవానికి పుట్ట బంగారం కోసం సాయంత్రం వేళలో యోగ, ఉగ్ర, వెంకటేశ్వర స్వామివార్ల ఉత్సవ మూర్తులను ఆలయం నుండి మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లారు. శ్రీ లక్ష్మి నరసింహస్వామి వార్ల ఉత్సవ మూర్తులను చింతామణి చెరువు సమీపాన గల వేదికపై ఆసీనులను చేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామివారు ఓల్డ్ టిటిడి వద్దకు ఊరేగింపుగా వెళ్లారు. అర్చకులు మరోసారి స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పుట్ట బంగారాన్ని సేకరించారు. తదుపరి ఊరేగింపుగా దేవాలయానికి చేరుకున్నారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పూజా కార్యక్రమంలో



పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు బత్తిని అరుణ, స్థానిక సిఐ రాం నరసింహారెడ్డి, ఎస్సైలు ఉదయ్‌కుమార్, ఉమాసాగర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలింతలు,పిల్లల ఆహారపు అలవాట్లపై అవగాహన



**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

గొల్లపల్లి మండలంలోని రంగధాముని పల్లి, కొన్నపల్లి అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్షం కార్యక్రమాలు నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత బాలింతలకు, పిల్లలకు ఆరోగ్యంగా ఉండటానికి తీసుకోవాల్సిన ఆహారంపై అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు గర్భం ధరించిన నుండి పది నుండి పన్నెండు కిలోల బరువు పెరగాలని ప్రతి రోజు ఒక గంట విశ్రాంతి తీసుకుంటూ ఆకుకూరలు, బీట్‌రూట్, క్యారెట్‌లు గింజ ధాన్యాలు బెల్లం, పల్లీలు, ఆహారంలో తీసుకోవాలని అన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ తార, ప్రధానోపాధ్యాయురాలు హేన, ఎఎన్ఎం చిలుకమ్మ, అంగన్వాడీ టీచర్లు రమాదేవి, రాజేశ్వరి, ఆశావర్కర్ రమ గర్భవతులు, బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

## మంకీ గన్‌లకు భలే గిరాకి



**ధర్మపురి,ప్రభాతవార్త :**

కోతుల బెడద నివారణ కోసం ప్లాస్టిక్ పైప్‌తో తయారు చేసిన మంకీ గన్‌లను ధర్మపురి క్షేత్రంలో గత రెండు రోజుల నుండి కొందరు వ్యక్తులు విక్రయిస్తుండగా, స్థానికులు అధిక సంఖ్యలో వాటిని కొనడంతో మంకీ గన్‌లకు గిరాకీ పెరిగింది. గత కొన్ని సంవత్సరాల నుండి ధర్మపురి క్షేత్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉంటుండగా వాటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్లాస్టిక్ పైప్‌తో తయారు చేసిన గన్‌లలో కార్బోహెడ్ ముక్కను వేసి పేల్చితే పెద్ద శబ్దం వస్తుండడంతో కోతులు భయపడి పారిపోతున్నాయి. దాంతో మంకీ గన్‌లను కొనడానికి స్థానికులు ఆసక్తి చూపుతున్నారు.

## చెక్ పోస్ట్ వద్ద నగదు పట్టివేత



**ఇబ్రహీంపట్నం, మార్చి 20, ప్రభాతవార్త:-**

జిల్లా సరిహద్దు గల గండి హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన అంతర్ జిల్లా చెక్‌పోస్ట్‌లో ఇబ్రహీంపట్నం ఎస్సై అనిలళ్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేయగా నిర్మల్ జిల్లా లోంకేశ్వర మండల్ కిష్టాపూర్ గ్రామానికి చెందిన తీగల భరత్ గౌడ్ జమ్మికుంటకు వెలుతుండగా బండలింగాపూర్ చెక్‌పోస్ట్ వద్వ ఎస్సై అనిల్ తన సిబ్బందితో తనిశీలు చేయగా ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న రెండు లక్షల రూపాయలను సీజ్ చేసినట్లు తెలిపారు. అంతకముందు కరీంనగర్ జిల్లాకు చెందిన కోట శ్రీనివాస్ నిజామాబాద్ నుండి కరీంనగర్‌కు వెలుతుండగా చెక్‌పోస్ట్ వద్ద తనికీ చేయగా 53,000 రూపాయలు ఎలాంటి ఆధారాలు లేకుండా తన వద్ద ఉండటంతో పోలీసులు సీజ్ చేశారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు విలువ కీలకం

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పిజి కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్నటువంటి ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో ఐదవ రోజు బుధవారం శ్రమదాన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సాయి నగర్‌లోని వీధులలో గల చెత్త చెదారాలని, వ్యర్థ పదార్థాలను, పిచ్చి మొక్కలను తొలగించారు. సాయిబాబా దేవాలయం దాని పరిసరాలను శుభ్ర పరిచారు. కార్యక్రమంలో శాతవాహన విశ్వవిద్యాలయం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఈ. మనోహర్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు యూనిఫాం లేని సైనికులను కొనియాడుతూ సమాజంలో ఓటరు చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కొడిమ్యాల గ్రామంలో ఓటర్ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్. గోపికృష్ణ, కె. సతీష్‌కుమార్, మాజీ ఉపసర్పంచ్ జి. జీవన్‌రెడ్డి, ఎంపిటిసి మహేష్, అధ్యాపకులు డ్రా అలీఖాన్, శ్రీనివాస్, సాగర్, శ్రీనాథ్, మోహన్, ప్రసాద్, మహేంధర్, జాశ్వంత్‌సింగ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పుస్తె, మెట్టెలు అందజేత

**తంగళ్ళపల్లి, మార్చి 20, ప్రభాతవార్త:-**



తంగళ్ళపల్లి మండలం బాల మల్లు పల్లె ఎడ్ల వాణికుంట గ్రామంలో రాధారపు కవిత మల్లేశంల కూతురి వివాహానికి కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తె, మెట్టలు అందజేశారు. పాల డైరీ సూపర్వైజర్ అనంతరెడ్డి, అద్యక్షుడు రాజేశం, మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డిలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

**జగిత్యాల, సారంగపూర్, భీర్‌పూర్, మల్యాల, కోడిమ్యాల,భీమారం**

## వైభవంగా చెన్నకేశవస్వామి కళ్యాణ మహోత్సవం

### నేడు రథోత్సవం, జాతర

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని వెల్ది గ్రామంలోని శ్రీచెన్నకేశవస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా బుధవారం నిర్వహించారు. చెన్నకేశస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అభిషేకం హోమం ప్రత్యేక పూజలు చేశారు. చెన్నకేశవస్వామి కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో దేవాలయం అంతా భక్తులతో కిటకిటలాడింది. కళ్యాణ మహోత్సవానికి ఆలయం ఆవరణమంతా రంగురంగు పువ్వులతో అందంగా అలంకరించారు. గురువారం చెన్నకేశవస్వామి రథోత్సవం, జాతర కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ విశ్వనాథచారి, గౌరవ అధ్యక్షుడు కిషన్‌రావు, ఎంపీటీసీ రుద్రవరం పద్మప్రభాకర్, మాజీ సర్పంచ్ రుద్రవరం లక్ష్మిసాయికుమార్, ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు తాల్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీలు కోలా లక్ష్మీవీరేశం, లక్ష్మిరాంచంద్రరావు, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోల రమేష్, కోశాధికారి గంప చంద్రమొగిలి, కార్యవర్గ సభ్యులు నగునూరి ప్రవీణ్‌కుమార్, వీరగోని వరలక్ష్మి, బాలసాని భాగ్యలక్ష్మి, ఏలగందుల రామకృష్ణ, పప్పు మొండయ్య, పప్పు లక్ష్మయ్య, పినమల్ల కొమురయ్య, గడమల్ల నర్సింగం, తగరపు రమేష్, ననువాల ప్రభాకర్, పప్పు సత్తయ్య, మహిళలు పాల్గొన్నారు.

## ఓల్డ్ హైస్కూల్‌ల్బో క్విజ్ పోటీ అవగాహన కార్యక్రమం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**




జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓల్డ్‌లో స్వీప్ ఓటర్ అవగాహన కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి ముగ్గులతో అలంకరించి ర్యాలీ నిర్వహించి ఓటర్ అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాద్యాయులు మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఓటుపై అవగాహన కలిగి ఉండాలని ఓటర్స్ ఎడ్యూకేషన్‌లో భాగంగా ప్రతి ఓటర్‌ను భాగస్వామ్యం చేసే విధంగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని 100 శాతం ఓటింగ్ చేయాలని ఎలాంటి ప్రలోబాలు లేకుండా భయం లేకుండా బేధ భావం లేకుండా ఓటింగ్ చేయాలని ఓటు వేయాలని ఓటు యొక్క విలువను తెలుసుకొని ప్రతి ఒక్కరు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముగ్గులు వేసి ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రధానోధ్యాయులు వి. రజిత, ఉపాధ్యాయులు బోనగిరి దేవయ్య, కె. పద్మ, ఆనందరావు, సూర్యప్రకాష్, విద్యాదేవి, అరుణ, అనిత, సురేంధర్, మల్లికార్జున్, హరిత, శ్రీనివాస్, రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికులకు వేతనాలు పెంచాలి



కోరుట్ల, ప్రభాతవార్త

బీడీ కార్మికులకు వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బోగ గోవర్ధన్, సుతారి రాములు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం కోరుట్ల డివిజన్‌లోని సి.ప్రభాకర్ భవన్‌లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, వరంగల్, ఉమ్మడి జిల్లాల పరిధిలోని బీడీ పరిశ్రమలలో పనిచేస్తున్న ఏడు లక్షల మంది బీడీ కార్మికులు చాటన్ ప్యాకింగ్ నెలసరి ఉద్యోగులకు రెండు సంవత్సరాల వేతన ఒప్పంద కాలపరిమితి మార్చి 31తో ముగుస్తున్నందన్నారు. ప్రస్తుతం రోజురోజుకు ధరలు పెరిగిపోయినందున వెయ్యి బీడీలకు మూలవేతనం 3వందలకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు ఎండి.ముక్రం, కొక్కుల శాంత, అనసూయ, భాను ప్రసాద్, దీకొండ శ్రీనివాస్, అన్నం రాధ, ఆదె రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### టేకేదారులకు కమీషనర్ రేటు పెంచాలి

బీడీ టేకేదారులకు కమీషన్ రేటును పెంచాలని డిమాండ్, బీడీ పరిశ్రమలో పనిచేసే బీడీ టేకేదారులకు, బీడీ యాజమాన్యాలకు వారధిగా పనిచేస్తున్న వారికి కమీషనర్ రేట్లు పెంచాలని కమీషన్‌దారుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు సుతారి రాములు డిమాండ్ చేశారు. కోరుట్ల డివిజన్‌లో నిర్వహించిన సమావేశంలో రెండు సంవత్సరాలకు కుదుర్చుకున్న ఒప్పంద గడువు మార్చి 31తో ముగుస్తుందన్నారు. మార్కెట్లో నిత్యం పెరుగుతున్న ధరలు ఎగుమతి, దిగుమతి రవాణా ఖర్చులు పెరిగిపోయినందున వెయ్యి బీడీలకు 18నుండి 30రూపాయలకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీడీ కమీషన్‌దార్ల సలహాదారులు బోగ గోవర్ధన్, ముక్రం, భానుప్రసాద్, శ్రీనివాస్, రంగారెడ్డి, అనసూయ, కొక్కుల శాంత, శంకర్, మల్లారెడ్డి, వెంకన్న, సాంబయ్య, నర్సయ్య, భూమయ్య, రాజేశం, లక్ష్మణ్, పరాందాం, రమేష్, లింగం బాపురావు, శంకర్, శేఖర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## శిశు సంక్షేమ పోషణ పక్షోత్సవాలు



కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:

మండలంలోని యూసుఫ్ నగర్, అయిలాపూర్, తిమ్మయ్య పల్లె, కిషన్‌రావుపల్లె గ్రామాల్లో అంగన్‌వాడి కేంద్రాలల్లో మహిళా భివృద్ధి శిశు సంక్షేమ పోషణ పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి కేంద్రాలల్లో చిరుధాన్యలపై, రక్తహీనత, అరోగ్యకరమైన అహారపు అలవాట్లపై,పిల్లలకు చేతుల శుభ్రతపై ఐసిడిఎస్ సూపర్ వైజర్ షైనిమాథ్యూ అవగాహణ కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు సుజాత,మంజుల, పద్మావతి,రాజమణి, భాగ్యలక్ష్మి,సుజాత, ఎఎస్ఎంలు, ఆశాకార్యకర్తలు,

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు సన్మానం

కథలాపూర్, ప్రభాతవార్త



రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమైక్య చైర్మెన్ మెట్టు సాయికుమార్ నియమించినందుకు గానూ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిషర్‌మెన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోపరపు రజనీకాంత్, ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి కల్లెడ గంగాధర్, ధర్మపురి నియోజకవర్గ వెలగటూరు మండల అధ్యక్షుడు గుమ్మల వెంకటేష్, జగిత్యాల నియోజకవర్గ ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కార్యదర్శిరాజేష్‌లు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం రైతులను, యువతను నిర్లక్ష్యం చేస్తుంది : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



రాయికల్, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం రైతులను, యువతను నిర్లక్ష్యం చేస్తుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి అనేక రూపకల్పనలు చేశామని, రైతులకు, వ్యవసాయ కూలీలకు అండగా నిలిచామన్నారు. వరిధాన్యంతో పాటూ వ్యవసాయ నిత్యావసర సరులకు మద్దతు ధర కల్పించామన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తే సోమరి పోతులు అవుతారంటున్న బీజేపీ నాన్ ప్రోడాక్టవిటీ అకౌంట్ కింద లక్షల కోట్ల రూపాయాలు ఎలా మాఫీ చేస్తారని ప్రశ్నించారు. రైతాంగ ఉద్యమకారుడు చరణ్‌సింగ్, రూపకర్త స్వామినాథన్ పేర్లు చెప్పుకొని కేంద్రం ఎలాంటి ఆలోచన విధానంను ఆచరించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని యువతను మోసం చేయడంతో యువకుల భవిష్యత్తు తల్లిదండ్రులకు భారంగా మారారన్నారు. అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే ఆరు ప్రధాన హామీలు అమలు చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమని గుర్తుంచుకోవాలన్నారు. గతంలో జిల్లా వ్యాప్తంగా మూతపడ్డ సురక్షిత మంచినీరు ఫిల్టర్‌బెడ్‌లను పునః ప్రారంభించుటకు, మరమ్మత్తులు చేసేందుకు రాయికల్, రామాజీపేట్ చెరువు అనుసంధానంగా ఫిల్టర్‌బెడ్‌కు రూ.4కోట్ల 90లక్షలు మంజూరయ్యాయని, కుమ్మరిపల్లి వ్యవసాయ రెవెన్యూ పరిధిలో గల తుర్కసి కాలనీ వరకు రోడ్డు నిర్మాణంకు రూ. 2కోట్ల 70లక్షలు, రాయికల్ జూనియర్ కళాశాల నుండి ఇటిక్యాల వడ్డెర కాలనీ వరకు రోడ్డుకై రూ. కోటి 30లక్షలు మంజూరీ చేశామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రైతు రక్తదానం



రాయికల్, ప్రభాతవార్త

రాజనగరం గ్రామానికి చెందిన జిన్న మల్లేశం రక్తహీనతతో జగిత్యాల మణికంఠ ఆస్పత్రిలో చేరారు. ఆయనను పరీక్షించిన వైద్యులు ఏబీ-పాజిటివ్ రక్తం అవసరమని తెలుపడంతో మండలంలోని ఆలూర్ గ్రామానికి చెందిన కిసాన్ సంఘ్ జిల్లా నాయకులు మెక్కొండ రాంరెడ్డి రక్తదానం చేసి ఆదుకున్నాడు. రక్తదానం చేసిన రాంరెడ్డిని మిత్రులు బండారి వెంకటేష్, నల్లాల తిరుపతి, మల్లారెడ్డి రాజులు, ఆస్పత్రి వైద్యులు, రోగిబంధువులు అభినందించారు.

## కేఎంపీఎల్ సీజన్ -2 ప్రారంభం



కథలాపూర్, ప్రభాతవార్త

మండలంలోని భూషణ్‌రావుపేట్ గ్రామంలో కథలాపూర్ మండల ప్రీమియం లీగ్ సీజన్-2ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. యువతకు చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. అనంతరం మండలంలోని దూలూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మురళీకృష్ణ రైస్‌మిల్‌ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కోరుట్లనియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావులు ప్రారంభించారు. రైతులకు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బిజిగిరి షరీఫ్ దర్గాలో ఈటల జన్మదిన వేడుకలు జరిపిన మైనార్టీ నాయకులు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలీ దర్గాలో మాజీ మంత్రి ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా జమ్మికుంట ముస్లీం మైనార్టీ నాయకులు బుధవారం దర్గాలోని సమాధులను చాదర్లు సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మైనార్టీ నాయకుడు మహమ్మద్ నసీరుద్దీన్ మాట్లాడుతూ మాజీ మంత్రి ఈటల రాజేందర్ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజ్‌గిరి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో గెలవాలని దర్గాలో ప్రార్థించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మొహమ్మద్ నసీరుద్దీన్, మహమ్మద్ అహ్మద్, మహమ్మద్ యాకూబ్, మొహమ్మద్ హబీబ్ పాల్గొన్నారు.

## ఎస్.ఐని కలిసిన నాయకులు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

కోరుట్ల పోలిసు స్టేషన్‌కు బదిలిపై వచ్చిన ఎస్.ఐ శ్వేతను కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి బుధవారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ కార్యక్రమంలో జోగిన్‌పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తేలు రాజ్‌కుమార్, ఇంద్రాల హరీష్ పాల్గొన్నారు.

## భారత్ బియ్యం విక్రయ కేంద్రం ప్రారంభం



కోరుట్ల, ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారధ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ రైస్ పథకంలో భాగంగా పట్టణంలోని భీమునిదుబ్బ ప్రాంతంలో గల భారత్ రైస్ విక్రయ కేంద్రం బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ భారత్‌రైస్ పథకంతో పేద, మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన బియ్యం అతి తక్కువ ధరలకే లభిస్తుందని, ప్రతి ఒక్క కుటుంబం మూడు పూటలా భోజనం చేయవచ్చన్నారు. ఈ పథకంలో భారత్ రైస్ కొనుగోలు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్, సీనియర్ నాయకులు బెజ్జారపు చందు, జక్కుల ప్రవీణ్, గందె నవీన్, బీజేవైయం అధ్యక్షులు కలాల సాయిచందు, రంజిత్‌రావు, గుండేటి సంజీవ్,సాయి పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

కోరుట్ల అర్భన్, ప్రభాతవార్త




పదో తరగతి పరీక్షల కేంద్రాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాడవేని సునీల్ అన్నారు. పదోతరగతి పరీక్షల కేంద్రాలలో పరీక్షలు రాసే విద్యార్థులకు కేంద్రాలలో తాగునీరు సదుపాయం కల్పించాలని, గదులలో పరిశుభ్రత పాటించాలని కోరారు. విద్యార్థులు పరీక్ష సమయాలు దృష్టిలో పెట్టుకొని ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా నిశ్చింతగా వ్రాయాలని సూచించారు.

# ప్రశాంతంగా మత్స్యసహకార సంఘం ఎన్నికలు



మఠంపల్లి మార్చి 20 ప్రభాతవార్త

మఠంపల్లి మండలకేంద్రంలో మత్స్యసహకార సంఘం ఎని నకలు బుధవారం ప్రశాంతంగా ముగిసాయి. మత్స్య సొసైటి భవనంలో మత్స్యసహకార సంఘం అధి కారుల సమక్షంలో ఉదయం 7 గం.నుండి మధ్యాహ్నం 1 గం.వరకు ఎన్నికలు జరిగాయి. మొత్తం 281మంది సభ్యులు ఉన్న ఈ సొసైటికి 9మంది డైరెక్టర్లు ఉంటారు. 9మంది డైరెక్టర్లలో మెజార్టీ మెంబర్లు మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, సెక్రటరీని, కోశాధికారిలను ఎన్నుకుంటారు. 9మంది డైరెక్టర్లకు గాను 7గురు పురుషులు, ఇద్దరు మహిళలకు రిజర్వేషన్ కేటాయించడం జరిగింది. 9 మంది డైరెక్టర్లకుగాను 24మంది పోటీలో నిలవగా, గెలుపొందిన వారిలో త విడబోయిన నాగేశ్వరరావు, చింతల లక్ష్మినారాయణ, చింతల వీరబాబు, చాగంటి నర్సింహారావు, తుంగం వీరయ్య, తవిడబోయిన వీరయ్య, తవిడబోయిన కృష్ణ, కర్నె సైదమ్మ, బుడ్డి సక్కుబాయమ్మలు 9మంది గెలుపొందారు. గురువారం ఎన్నికల అధికారుల సమక్షంలో మెజార్టీ డైరెక్టర్లు సహకార సంఘం అధ్యక్షుడిని ఎన్ను

# భగత్ సింగ్ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి: ఏఐవైఎఫ్

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ భగత్ సింగ్ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్ పిలుపునిచ్చారు. మోటకొడూర్ మండల కేంద్రంలో అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) మండల కమిటీ బుధవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్, సిపిఐ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం మాట్లాడుతూ.. భగత్ సింగ్ జీవితం భారత దేశ యువతకు స్ఫూర్తిదాయకమని, అటువంటి మహనీయుని త్యాగాలను నేటి సమాజానికి తెలపాల్సిన బాధ్యత సాలకులదేనని ఉద్ఘాటించారు. భగత్ సింగ్, రాజ్‌గురు, సుక్ దేవ్‌ల వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా భీరకాయల మధు, ప్రధాన కార్యదర్శిగా బొలగాని అశోక్, మండల ఉపాధ్యక్షులుగా మారబోయిన దేవరాజు, హాజీ మస్తాన్, సహాయ కార్యదర్శిగా గట్టికొప్పుల శ్రీధర్, దామరి నర్సింహ్మ ఎన్నికయ్యారు. ఈ



కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మహ్మద్ నహీమ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, జిబిలీకపల్లి పాండు, పిట్టల కర్ణాకర్, రేగు పాండు, బీరకాయల పరిశురాం, కట్కూరి దయాకర్, మారబోయిన నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్య రాకుండా చూడాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

మండలంలో త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో తాగునీటి సమస్యపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో రాబోవు వేసవికాలంలో త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రస్తుతం ఎలాంటి త్రాగునీటి సమస్య లేదని అన్నారు. రాబోవు కాలంలో సమస్య వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ బోర్లను గుర్తించి మోటార్లను రిపేరు చేపించాలని అధికారులను ఆదేశించారు. ఒకవేళ ప్రభుత్వ బోర్ల ద్వారా నీరు



సరిపోని ఎడల ప్రైవేటు వ్యక్తుల బోర్లను గుర్తించి లీజుకు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.ఝాన్సీ లక్ష్మీబాయి, తహసిల్దార్ దేశ నాయక్, గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

రాష్ట్రంలో రెడ్డిల అభ్యున్నతికై సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేసి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల పేద మధ్యతరగతి రెడ్డి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా రెడ్డి సంఘం నాయకులు యాస లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. రెడ్డి కార్పొరేషన్‌కు ప్రత్యేక నిధులు కేటాయించి రెడ్డి కుటుంబాలకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.



రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు జిల్లాల శేఖర్ రెడ్డి, అనంతరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, నాగం లక్ష్మారెడ్డి, నోముల వెంకటరెడ్డి, యాస కిరణ్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాముకుంట, బసంతపురంలో పోషన్ పక్వాడా కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:

పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా బుధవారం రాజాపేట మండలంలోని పాము కుంట అంగన్వాడీ కేంద్రంలో రాజాపేట ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణ అధ్యక్షతన తల్లుల సమావేశం ఏర్పాటు జరిగింది. సమావేశంలో తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పిస్తూ మంచి ప్రోటీన్లు, విటమిన్స్, పోషక విలువలు ఉన్న ఆహారాన్ని ప్రతిరోజు తల్లులు తీసుకుంటూ తమ బిడ్డలకు కూడా మంచి పోషకాహారాన్ని ఇవ్వాలని, ప్రతిరోజూ పిల్లల భోజనంలో ఏదో ఒక చిరుధాన్యంతో ప్రత్యేకమై వంటలు చేసి పిల్లలు ఇష్టంగా తినేటట్టు చూడాలని, వారికి చిరుధాన్యాల డిస్ప్లే ద్వారా వివరించారు. అలాగే అంగన్వాడీ టీచర్లు శాంత, కళ్యాణి, కృష్ణ లీల తల్లులకు ప్రతి ఒక్కరూ అంగన్వాడీ సేవలను వినియోగించుకోవాలని, . ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఆశా కార్యకర్తలు, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు. బసంతాపురం అంగన్వాడీ టీచర్ మంజుల అధ్యక్షతన అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడ కార్యక్రమం జరిగింది.



## రాజన్న సిరిసిల్ల వార్త

సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట

# అంగన్వాడీ సూపర్వైజర్ మృతి

రామగిరి–ప్రభాతవార్త

రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన అంగన్వాడీ సూపర్వైజర్ రేండ్ల స్వరూప బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ, వరంగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ హార్ట్‌స్ట్రోక్ తో మృతి చెందింది. ఈమె గ్రామంలో అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహిస్తు, 2022 నవంబర్ లో అంగన్వాడీ సూపర్వైజర్ గ్రేడ్–2 గా పదోన్నతి పొందింది. ప్రస్తుతం ఈమె మంథని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ లోని ముత్తారం మండలంలో సూపర్వైజర్ గా పనిచేస్తుంది. జిల్లా పీడీ రౌఫ్ ఖాన్, మంథని ఇంచార్జి సీడీపీఓ స్వరూప రాణి, ఉమ్మడి కమాన్‌పూర్ మాజీ జెడ్పీటీసి గంట వెంకటరమణారెడ్డి, అంగన్వాడీ సూపర్వైజర్ లు కొప్పుల అనిత, మాటేటి శారద, లక్ష్మి, స్వప్న, కృష్ణ, ఆసిఫ్, వేముల కనకయ్య లు మృతదేహానికి నివాళులర్పించి, ప్రగాఢ సంతాపం తెలిపారు.

# రైతుకు బహుమతిగా ద్విచక్ర వాహనం



రామగిరి–ప్రభాతవార్త

రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలోని డీసీఎంఎస్ ఫెర్టిలైజర్ షాప్ ద్వారా రైతు సంబరాలలో భాగంగా కోరమండల్ కంపెనీ వారు బహుమతి కూపన్లు అందజేశారు. ఈ బహుమతి కూపన్లతో రామయ్యపల్లె గ్రామానికి చెందిన రైతు కేషవేణి కుమార్ కు సమారు 85వేల విలువగల ద్విచక్ర వాహనాన్ని బహుమతిగా పొందారు. కోరమండల్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ డీసీఎంఎస్ ఫెర్టిలైజర్ షాప్ ధర కోరమండల్ 20-20-0-13 ఎరువులను విక్రయించగా ఎరువుల బస్తాలకు రెండు బస్తాలకు గాను ఒక ఉచిత బహుమతి కూపన్లను అందజేయగా బుధవారం డ్రా ఓపెన్ చేయగా కేషవేణి కుమార్ ద్విచక్ర వాహనం గెలుపొందారని ఆయన తెలిపారు. రైతులకు కోరమండల్ కంపెనీ ద్వారా అనేక రకాల ఎరువులను క్రిమిసంహారక మందులను అందిస్తుందని రైతులు వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ సాజన్, పెద్దపల్లి జిల్లా డిప్యూటి మేనేజర్ రాహుల్ కుమార్, డీసీఎంఎస్ ఫెర్టిలైజర్ షాప్ నిర్వాహకులు గిరవేన రాజ కొమురయ్య, మార్కెటింగ్ డెవలప్మెంట్ మేనేజర్ లు పాల్గొన్నారు.

# జీఎంకు వినతి పత్రం

రామగిరి–ప్రభాతవార్త



ఆర్జీ–3 జనరల్ మేనేజర్ ఎన్ సుధాకర్ రావుకు ఆర్జీ–3 ఏరియా ఐఎన్‌టీయూసి వైస్ ప్రెసిడెంట్ కోట రవిందర్ రెడ్డి ఆద్వర్యంలో జీఎం ఆఫీస్ లోని పలు సయస్యల మీద జీఎంకు వినతి అందజేశారు. మెరుగైన మౌళిక సదూపాయాలు కల్పించాలని. మహిళలకు క్రెచ్ ఏర్పాటు మరియు క్యాంటీన్ ఫర్నిచర్ కల్పించాలని, ద్విచక్ర వాహన పార్కింగ్ షెడ్ పునరుద్దరించాలని వినతి పత్రంలో కోరారు. నాయకులు మద్ది రాజ్‌కుమార్, జీఎం కార్యాలయం పిట్ కమిటీ సభ్యులు రవి కుమార్, గణేష్, మల్లిక, జ్యోతి, లావణ్య, వేదశ్రీ పాల్గొన్నారు.

# అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి





- కరీంనగర్ ఎంపీ, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్
- ముస్తాబాద్ మండలంలో పంట నష్టపోయిన రైతులను పరామర్శ

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** అకాల భారీ వర్షానికి పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని కరీంనగర్ ఎంపీ, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముస్తాబాద్ మండలంలో అకాల భారీ వర్షానికి రైతులు నష్టపోయిన పంటలను బుధవారం ఆయన పరిశీలించారు. జరిగిన పంట నష్టం వివరాలను రైతుల నుంచి అడిగి తెలుసుకున్నారు. మరో పది పదిహేను రోజుల్లో చేతికస్తుందనుకున్న పంట నష్టపోయామంటూ తమ బాధలను చెప్పుకుంటూ ఆయన ముందు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన పంటలపై పూర్తి స్థాయిలో అధికారులు అంఛనాలు వేయాలని, ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం అందేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన రైతులకు భరోసా కల్పించారు. అదేవిధంగా భారీ వర్షం, ఈదురు గాలులతో విద్యుత్ స్థంబం విరిగి మీద పడి మృతి చెందిన ముస్తాబాద్ మండలానికి చెందిన ఎల్సాని ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. ప్రభుత్వం నుంచి సహాయం అందేలా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం ముస్తాబాద్‌లో విరిగిపడ్డ చెట్లను, ధ్వంసమైన కరెంట్ తీగలను, దెబ్బ తిన్న ఇండ్లను పరిశీలించారు. తదనంతరం అక్కడి నుంచి గంభీరావుపేటకు బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట ఎస్సీ మోర్చ జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్.ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు రాణిరుద్రమ దేవి, జె.సంగప్పతోపాటు జిల్లా బిజెపి నాయకులున్నారు.

# నష్టపోయిన రైతులకు యుద్ధప్రాతిపదికన నష్టపరిహారం అందించాలి

- ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- కరీంగనర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ - వడగళ్ల వానతో దెబ్బతిన్న పంటలు పరిశీలన

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** ప్రకృతి వైపరిత్యాల మూలంగా నష్టపోయిన రైతులకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం గంభీరావుపేట శివారులో వడగళ్ల వానతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని ఆరోపించారు. ఎన్నికల ముందు రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్ని ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి, రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ. 15వేలు, క్వింటాల్‌కు రూ. 5వందల బోనస్, 2లక్షల రుణమాఫీలు లాంటి హామీలు అధికారంలోకి వచ్చి 100 రోజులు కావస్తున్న ఎందుకు అమలు చేయడంలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనకు కాంగ్రెస్ పాలనకు తేడా ఏముందని ఎద్దెవచేశారు. ఇలాంటి ప్రకృతి వైపరిత్యాలు జరిగిన సమయంలో రైతులను ఆదుకోవచ్చునని భావించి కేంద్ర ప్రభుత్వం ఫసల్‌బీమా పథకాన్ని అమలు చేస్తామంటే గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పుకోలేదని, తామే రైతులకు రూ. 5లక్షల పంటల బీమా కల్పిస్తామని చెప్పి నేటి వరకు అమలు చేయలేదని గత ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. గత సంవత్సరం వడగళ్ల వాన కురిసి వందల ఎకరాల్లో పంట నష్టం జరిగి ఎకరాకు రూ. 10వేల నష్టపరిహారం అందిస్తామని చెప్పి ఇప్పటీవరకు రైతులకు చిల్లి గవ్వ ఇవ్వలేదన్నారు. ఎకరాకు రైతు రూ. 25వేల పెట్టుబడులు పెట్టి అదే కౌలు రైతు అయితే అదనంగా మరో 15వేల పెట్టుబడి పెట్టి తీరా పంటలు చేతికి వస్తాయనుకున్న సమయానికి చేతికి



అందకుండా పోతుతుండడం భాదకరమన్నారు. నష్టం జరిగిన ప్రతీ ఏటా అప్పటీపూర్తి అధికారులచే సర్వేలు నిర్వహించి నామమాత్రంగా చేతులు దులుపుకుంటున్నారని, అలా కాకుండా ప్రభుత్వం రైతులకు నమ్మకం కల్గించే విధంగా జరిగిన నష్టానికి పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. పంట నష్టం వివరాలను బాధిత రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు అధైర్యపడవద్దని ప్రభుత్వం నుండి సాయమందేలా కృషి చేస్తానన్నారు. ఆయన వెంట బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి, మండల బిజెపి అధ్యక్షులు గంట అశోక్, ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు రెడ్డబోయిన గోపి, దేవసాని కృష్ణ, రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు కొక్కు దేవేందర్‌యాదవ్, గడ్డమీది ప్రసాద్‌రెడ్డి, కిసాన్‌మోర్చ అధ్యక్షుడు కోడె రమేష్, విగ్నేష్, సీనియర్ నాయకులు పత్తి స్వామిరాజు, మండ్ల లక్ష్మణ్, లక్ష్మీపురం రాజుగౌడ్, డాక్టర్ సత్యనారాయణ, గుర్రం నాగరాజుగౌడ్, అన్వర్, దేవేందర్‌గౌడ్, రవిగౌడ్, అంజనేయులుతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలి

- జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వంద రోజుల పరిపాలన పూర్తయిన్పటికీ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని ఆరోపించారు. రామగుండం నియోజక వర్గంలో తాను చేపట్టిన పనులు మాత్రమే ప్రారంభించారని, కొత్తగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఏమీ లేవని అన్నారు. ఎన్టీపీసీతోపాటు స్థానిక ప్రధాన చౌరస్తాలో చేపట్టనున్న రోడ్డు వెడల్పులో భాగంగా ఆశ్రయంకొల్పోతున్న చిరు వ్యాపారులను ఆదుకోవాలని, వారికి తగిన న్యాయం చేయాలని, లేకపోతే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి నియోజక వర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, నాయకులు నడిపల్లి మురళీధర్ రావు, జెవి రాజు, మెతుకు దేవరాజ్, సిహెచ్.మొగిలి, నూతి తిరుపతి, జాహిద్ పాషా, బొడ్డు రవీందర్, కృష్ణవేణి, సంధ్యారాణి, కౌటం బాబు పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

- వొడితల ప్రణవ్



**కమలాపూర్, ప్రభాత వార్త:** హుజురాబాద్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ కమలాపూర్ మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘాన్ని బుధవారం సందర్శించారు. కమలాపూర్ మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో గత మూడు నెలల నుండి కోటి రూపాయల విలువ గల చేనేత వస్త్రాలు చేనేత సంఘం గోడౌన్ లోనే విలువ ఉండడం పట్ల కార్మికులకు రోజు వారి కూలి డబ్బులు ఇవ్వలేకపోతున్నామని కార్మికులు ఆందోళన చెందుతున్నారు. కార్మికులను ఆదుకోవాలని మూడు నెలల నుండి టెస్కో కార్పొరేషన్ వారు చెద్దర్లు, లుంగీలు, టవల్స్, బెడ్ షీట్స్, వివిధ రకాల వస్త్రాలను గత మూడు నెలల నుండి టెస్కో కార్పొరేషన్ సంస్థ వస్త్రాలను కొనుగోలు చేయలేకపోవడంతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని చేనేత సంఘ సహకార సంఘం సభ్యులు వొడితల ప్రణవ్ కు విన్నవించుకున్నారు. వారిని సహకార సంఘం గోడౌన్ కి తీసుకువెళ్ళి చూపించారు. 250 మంది సహకార సంఘం కార్మికులు తయారు చేసినటువంటి కోటి రూపాయలు విలువ గల వస్త్రాలను కార్మికులు తయారు చేశారని, వీటిని కొనుగోలు చేయలేక గోడౌన్ లోనే పేరుకుపోయాయని, కార్మికుల కష్టాలను ప్రణవ్ దృష్టికి సంఘ సభ్యులు తీసుకుని వెళ్ళారు. కార్మికుల సమస్యలను స్పందించిన వొడితల ప్రణవ్ జౌళి శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్ళి కార్మికుల సమస్యను, నిలువ ఉన్న వస్త్రాల కొనుగోలు పై మంత్రికి వివరిస్తానని త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం నాయకులు తౌటం రవీందర్, సాముల దామోదర్, తాటిపాముల రాముతో పాటు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పోలీసు భద్రత చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కథలాపూర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ షేక్ హబీబ్ కుటుంబానికి జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ భద్రత పథకం కింద మంజూరు కాబడిన 8,00,000/- రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. హబీబ్ కుటుంబానికి పోలీస్‌శాఖ తరుపున పూర్తి సహకారం అందిస్తూ వారి కుటుంబానికి భరోసా కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి శివం ఉపాధ్యాయ, బి సెక్షన్ సూపరిండెంట్ నయిం పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజులు పూర్తయిన

# ఇచ్చిన హామీలు నెరవేర్చలే

వరి,మొక్కజొన్న పంటలకు మద్దతు ధరతో పాటు

క్వింటాల్‌కు 500 బోనస్ అందజేయాలి

మామిడి రైతులకు ఎకరా 25 వేల నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి

చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి

ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న హామీలలో రైతుబంధు,పంటలకు మద్దతు ధర రైతులకు అందజేయాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం మోతె రోడ్డులో ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తయిన రైతుబంధు,పంటలకు మద్దతు ధర రైతులకు అందించడం లేదన్నారు. వ్యవసాయంపై వరంగల్ డిక్లరేషన్‌లో ప్రతి వ్యవసాయ ఉత్పత్తులకు 500 బోనస్ ఇస్తామని జగిత్యాల నడిబొడ్డున చెప్పారన్నారు. గత ప్రభుత్వం మిషన్ కాకతీయతో చెరువులను బాగుచేసి,భూగర్భ జలాలు పెంచింది. నియోజకవర్గంలో 4 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి రాబోతుంది. 2200 వరి మద్దతుధరతో పాటు 500 బోనస్ ఇవ్వాలి. రైతుబంధు సైతం ఇవ్వలేని పరిస్థితి నేడు వచ్చింది. 5 ఎకరాలపైన వ్యవసాయ భూములకు కూడా ఇవ్వలేదు. క్వింటాల్‌కు 500 బోనస్ చొప్పున నిధులు కేటాయింపు చేయాలి. మామిడి పంటకు ఇప్పటికే తామర పురుగు,తేనెమంచు,రోగాలతో అధిక నష్టం జగిత్యాల నియోజకవర్గంలో 35 వేల ఎకరాలలో 30 వేల ఎకరాలలో మామిడి పంటకు నష్టం వాటిల్లింది. హార్టికల్చర్ అధికారులతో కనీసం సమావేశం నిర్వహించారా,ఎకరా 25 వేల చొప్పున ఇచ్చిమామిడి రైతులను ఆదుకోవాలన్నారు. ఎస్సారెస్పీలో ఉన్న 19 టిఎంసిల నీటిని జగిత్యాలలో ఒక్క ఎకరం ఎండకుండా చూడాలన్నారు. సురేష్, జెడ్పిటిసి మహేష్, వైస్ ఎంపిపి రాజేంద్రప్రసాద్, శంకర్, రాజీరెడ్డి, శేఖర్‌రెడ్డి, గంగారెడ్డి, హరీష్, బాల ముకుందం, అరిఫ్, బిక్షపతి, లక్ష్మణ్, సత్తిరెడ్డి, వంశీబాబు, రాజు పాల్గొన్నారు.

## ఎల్ యం డీ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన సీపీ

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని ఎల్.యం.డీ పోలీస్‌స్టేషన్ ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహాంతి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషనలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు తెలుసుకున్నారు. త్వరిత గతిన వాటిని పూర్తి చేయాలనీ జూచించారు. రానున్న లోక్ సభ ఎన్నికల సందర్బంగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ ఆధికారులు అంతా నిజాయితీగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని జూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల పోలింగ్ కేంద్రాలను ప్రతిఒక్కరు విధిగా సందర్శించి లోటుపాట్లు ఉంటే పై అదికారులకు తెలపాన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లతో పాటుగా గతంలో ఎన్నికల సమయంలో జరిగిన గిడవల ఆదారంగా బాద్యులను గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే బైండోవర్ గడువు ముగిసిన వారిని తిరిగి బైండోవర్‌చేయాలన్నారు. స్టేషన్ పరిధిలోగల సమస్యాత్మాక, ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు దృష్టీసారించాలన్నారు. సీపీ వెంటాతిమ్మాపూర్ సీఐ స్వామీ, ఎల్.యం.డీ.ఎస్సై చేరాలు సిబ్బంది ఉన్నారు.

# ఇంటి వంట ముద్దు

- బయట ఫుడ్డు వద్దు - న్యూట్రిషన్, హెల్తీ ఫుడ్‌కు ప్రాధాన్యం ఇవ్వండి
- జంక్ ఫుడ్‌తో అనర్థాలు అధికం - వంటల్లో మగవారు సాయపడాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - రెవెన్యూ గార్డెన్‌లో మగవారికి వంటల పోటీలు






**కరీంనగర్,ప్రభాతవార్త:** ఇంట్లోనే తయారు చేసుకున్న హెల్తీ, న్యూట్రిషన్ ఫుడ్‌కు అందరూ ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. బయట దొరికే జంక్ ఫుడ్‌ను తీసుకోవడం వల్ల అధిక అనర్థాలు ఉంటాయని తెలిపారు. బుధవారం కరీంనగర్‌లోని రెవెన్యూ గార్డెన్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషన్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా మగవారికి వంటల పోటీలు నిర్వహించారు. దీనికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిధిగా హాజరై వంటకాలను రుచి చూశారు. మగవారు చాలా బాగా వంటలు చేశారని అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఫాస్ట్‌గా లభించే ఫాస్ట్ ఫుడ్‌ను ఎక్కువగా తీసుకోవద్దని, వాటి వల్ల చాలా అనర్థాలు, ఆరోగ్య సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. ఇంట్లోనే హెల్తీఫుడ్ న్యూట్రిషన్ ఫుడ్‌ను తయారు చేసుకొని తినాలని సూచించారు. సంప్రదాయ వంటకాలపై అధిక దృష్టి సారించాలని, వాటితోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. మహిళలకు వంట్లో మగవారు కొంత సాయం చేయాలని సూచించారు. మన ఆరోగ్యంలో మనం తీసుకున్న ఆహారమే కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. మహిళలకు దీటుగా మగవారు వంటలు చేయడం నేర్చుకోవాలని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. మహిళలు పోషకాహారాన్ని ఎక్కువగా తీసుకోవాలని పేర్కొన్నారు. కూరగాయలు ఆకుకూరలతో పాటు బలవర్ధకమైన ఆహారం తీసుకుంటూనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని తెలిపారు. వంటల పోటీల్లో కొత్తపెల్లి సెక్టార్ పరిధిలోని ఆసిఫ్ నగర్-4 అంగన్వాడీ సెంటర్‌కు ప్రథమ బహుమతి లభించింది. సురేష్ వెన్నెల దంపతులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ, అంగన్వాడీ టీచర్ మెంగాని పద్మలకు జిల్లా కలెక్టర్ బహుమతి అందజేశారు. దీంతోపాటు పలువురికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు, బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, డీఈఓ జనార్ధన్‌రావు, పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు, కరీంనగర్ రూరల్ సిడిపిఓ సబిత, అర్బన్ సిడిపిఓ లక్ష్మినారాయణ, గంగాధర సిడిపిఓ కస్తూరి, అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## రాజన్న ఆలయంలో 27 నుంచి
## 5 రోజుల పాటు శివ కల్యాణోత్సవాలు





**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో 27 నుంచి ఐదు రోజుల పాటు ఆది దేవుడి కల్యాణ వేడుకలు జరుగనున్నాయి. వేడుకలకు ఆలయం ముస్తాబవుతోంది. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ఐదు రోజుల పాటు ఆర్జిత సేవలను నిలిపివేయనున్నారు. శివ కల్యాణ వేడుకల సందర్భంగా ఆలయంలో ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. 28న పార్వతీ రాజరాజేశ్వర స్వామి వారి దివ్య కల్యాణం అత్యంత వైభవంగా జరుగనుంది. 30న స్వామివారి రథోత్సవం, వసంతోత్సవం నిర్వహిస్తారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో జరిగే శివ కల్యాణంకి ఒక ప్రత్యేకత ఉంది. దేశంలోని అన్ని శైవ క్షేత్రాలలో మహాశివరాత్రి రోజున శివుని కల్యాణం జరుపుతారు. వేములవాడ రాజన్న ఆలయంలో మాత్రం మహాశివరాత్రి తర్వాత శివ కల్యాణం నిర్వహించడం అనాదిగా, ఆనవాయితీగా వస్తోంది. వేములవాడ ఆలయంలో వైదిక స్మార్త ఆగమనాన్ని అనుసరించి పూజలు చేస్తుంటారు. మహాశివరాత్రి రోజున శివుడి పుట్టిన రోజుగా భావించడంతో ఆ రోజు కల్యాణం నిర్వహించరు. మహాశివరాత్రి తర్వాత కామదహనం అనంతరం శివ కల్యాణ వేడుకలను నిర్వహిస్తారు. 23వ తేదీన కామదహనం జరుగనుంది. ఆది దేవుడైన శివుడు తపస్సులో ఉంటే సృష్టి జరగదన్న భావనతో దేవతలు ఆయనకు కోరికలు కలగాలని మన్మధబాణం సంధిస్తారు. శివుడి ఆగ్రహంతో మన్మధుడు బస్మం అవుతాడు. మన్మధబాణం కోరికలతో శివుడు పార్వతిని పెళ్లి చేసుకుంటాడు అని అప్పుడే శివుని పెళ్లి అవుతుందని శివపురాణంలో ఉన్నట్లుగా అర్చకులు చెబుతున్నారు.

## జాతీయ స్థాయి ఒలంపియాడ్‌లో అల్ఫోర్స్ విద్యార్థులకు బహుమతులు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ సైన్స్, మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో అత్యుత్తమ బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు మ్యాథ్స్, సైన్స్ చాలా కీలకమని, వారికి పలు పోటీ పరీక్షల్లో జయకేతనం సాధించడానికై తోడ్పాటు అందిస్తూందని అన్నారు. పాఠశాల స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులను వివిధ స్థాయిలలో, సంస్థల వారు నిర్వహిస్తున్న పలు పోటీ పరిక్షలకు ఎంపిక చేయడం జరుగుతుందని అభిప్రాయపడుతూ ప్రతి ఒక్కరు అన్ని విధాలుగా అంశాలను సాధన చేసి పట్టు సాధించి ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ క్రమంలో ప్రముఖ పోటీపరీక్షల సంస్థ అయిన క్వెస్ట్ ఒలంపియాడ్ వారు నిర్వహించిన జాతీయ స్థాయి గణిత ఒలంపియాడ్ పాఠశాలకు చెందిన ఆర్.శ్రీతన్ 3వ తరగతి, కె.హాఫీష్ రెడ్డి 4వ తరగతి, రెడ్డి శ్రీరాజ్ రెడ్డి 5వ తరగతి, శివేన్ రెడ్డి, సిద్విక్, ఎన్.సహార్ష 6వ తరగతి, శ్లోకా పున్నమ్, వి.శ్రీచరణ్ రెడ్డి, పి.వంశీకృష్ణా 7వ తరగతి, స్వర విస్తృత్, సుమేదా మడమరాజు 8వ తరగతి, పి.శివాణి, జె.హాన్సిక రావు తదితరులు గెలుపొందారని హార్షం వ్యక్తం చేశారు. క్వెస్ట్ సైన్స్ ఒలంపియాడ్‌లో గెలుపొందిన విద్యార్థుల వివరాలు.. జి.జోయల్ డెవిన్, జి.శివాన్స్ రెడ్డి, వి.సహాస్ర 4వ తరగతి, సిద్విక్ నార్ల, పి.కృష్ణచైతన్య శ్రీ 6వ తరగతి, జి.ప్రన్మాయ రెడ్డి, శ్రీహిత చెట్టిరెడ్డి, శ్లోక పున్నం 7వ తరగతి, ఎం.అతీష్ పటేల్ 8వ తరగతి, సిహెచ్.సహాస్ర 9వ తరగతి, మరికొందరూ విద్యార్థులు ఘన విజయం సాధించారని సంతోషం వ్యక్తపర్చారు. విజేతలకు పుష్పగుచ్ఛాలతో పాటు మెమోంటోలను అందజేసి భవిష్యత్తులో నిర్వహించబోయే మరిన్ని బహుమతులు సాధించి ప్రతిభను పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.




## రైల్వే అధికారులకు అన్ని విధాలా సహకరిస్తాం

- అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్



**కరీంనగర్,ప్రభాతవార్త:** కొత్తపెల్లి-మనోహరాబాద్ రైల్వే లైన్ పనుల విషయంలో రైల్వే అధికారులకు అన్ని విధాలా సహకరిస్తామని అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో రైల్వే అథారిటీ అధికారులు, ఇరిగేషన్, మైనింగ్ శాఖ అధికారులతో రైల్వే లైన్ పనులపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఉప్పర మల్యాల, గర్షకుర్తి గ్రామాల్లో కొత్తపెల్లి-మనోహరాబాద్ రైల్వేలైన్‌కు సంబంధించిన భూ సేకరణ దాదాపు పూర్తయిందని తెలిపారు. దానికి సంబంధించిన రూ.58కోట్లు రైల్వే శాఖ డిపాజిట్ చేస్తే వెంటనే భూమి అందించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. కొత్తపెల్లి గ్రామంలో రైల్వే స్టేషన్ ఆధునికరించే పనులు అధికారులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. దానికి సంబంధించిన పనులకు మట్టి అందించే విషయంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అదనపు కలెక్టర్ చెప్పారు. రైల్వే లైన్ పనులను వేగివంతంగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైల్వే శాఖ సీఈ ప్లానింగ్ అమిత్ అగర్వాల్, కరీంనగర్ ఆర్డీవో కే.మహేశ్వర్, ఇరిగేషన్ ఎస్ఈ శివకుమార్, మైనింగ్ ఏడి రామాచారి, రైల్వే అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం రైతులను, యువతను నిర్లక్ష్యం చేస్తుంది

- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**రాయికల్, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం రైతులను, యువతను నిర్లక్ష్యం చేస్తుందని పట్టభద్రుల ఎమెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి అనేక రూపకల్పనలు చేశామని, రైతులకు, వ్యవసాయ కూలీలకు అండగా నిలిచామన్నారు. వరిధాన్యంతో పాటూ వ్యవసాయ నిత్యావసర సరులకు మద్దతు ధర కల్పించామన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తే సోమరి పోతులు అవుతారంటున్న బీజేపీ నాన్ ప్రోడాక్టవిటీ అకౌంట్ కింద లక్షల కోట్ల రూపాయాలు ఎలా మాఫీ చేస్తారని ప్రశ్నించారు. రైతాంగ ఉద్యమకారుడు చరణ్‌సింగ్, రూపకర్త స్వామినాధన్ పేర్లు చెప్పుకొని కేంద్రం ఎలాంటి ఆలోచన విధానంను ఆచరించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని యువతను మోసం చేయడంతో యువకుల భవిష్యత్తు తల్లిదండ్రులకు భారంగా మారారన్నారు. అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే ఆరు ప్రధాన హామీలు అమలు చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమని గుర్తుంచుకోవాలన్నారు. గతంలో జిల్లా వ్యాప్తంగా మూతపడ్డ సురక్షిత మంచినీరు ఫిల్టర్‌బెడ్‌లను పునః ప్రారంభించుటకు, మరమ్మత్తులు చేసేందుకు రాయికల్, రామాజీపేట్ చెరువు అనుసంధానంగా ఫిల్టర్‌బెడ్‌కు రూ.4కోట్ల 90లక్షలు మంజూరయ్యాయని, కుమ్మరిపల్లి వ్యవసాయ రెవెన్యూ పరిధిలో గల తుర్కసి కాలనీ వరకు రోడ్డు నిర్మాణంకు రూ. 2కోట్ల 70లక్షలు, రాయికల్ జూనియర్ కళాశాల నుండి ఇటిక్యాల వడ్డెర కాలనీ వరకు రోడ్డుకై రూ. కోటి 30లక్షలు మంజూరీ చేశామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# శ్రీ అయ్యప్ప స్వామి పుష్కర మహా కుంభాభిషేకానికి బ్రహ్మశ్రీ శ్రీ వెంకటేష్ శర్మ దిశనిర్దేశం

**హాజరైన 200మంది ఆలయ కమిటీ పాలకవర్గం**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

ఉత్తర తెలంగాణ ప్రాంతానికే అపరశబరిమలైగా పిలువబడుతున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 25వ వార్షికోత్సవ మహాకుంభాభిషేక మహోత్సవాలు ఈ నెల 22వ తేది నుండి 25వ తేది వరకు జరుగనున్నాయి. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం బ్రహ్మశ్రీ ఆగమ శాస్త్ర నిపుణులు, ప్రధాన తంత్రి శ్రీ వెంకటేష్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామిల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ పాలకవర్గం అత్యవసర సమావేశం అయింది. కరీంనగర్ జిల్లా నలుమూలాల నుండి అయ్యప్ప స్వామి భక్తులు జమ్మికుంట పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో భక్తులకు కనీస మౌళిక సదుపాయాల కల్పనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, పూజ కార్యక్రమాలపై గురుస్వామి వెంకటేష్ శర్మ, ఆలయ భక్త కమిటీ సభ్యులకు దిశ నిర్దేశం చేసారు. 22వ తేది శుక్రవారం జమ్మికుంట పట్టణంలో శివాలయం నుండి అయ్యప్ప స్వామి ఆలయం వరకు రథోత్సవం, 23వ తేది శనివారం ఆలయ ప్రాంగణంలో యాగశాల ప్రవేశం, 24వ తేది ఆదివారం నవచండీహోమంలు, 25వ తేది సోమవారం పుష్కర మహాకుంభాభిషేకానికి తరలివచ్చే ప్రజాప్రతినిధులు, వివిఐపిలు, అధికారులు, భక్తులు ప్రత్యేక పూజలలో పాలుపంచుకునే జంటలకు ఏర్పాట్లపై గురుస్వామి వెంకటేష్ శర్మ 12కమిటీలను ఏర్పాటు చేసి 200మందికి బాధ్యతలను అప్పగించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మామిడాల మనోహర్, ఇమ్మడి భాస్కర్ గురుస్వామి, ఎనిమిండ్ల రాజేంద్ర ప్రసాద్ గురుస్వామి, కంకణాల సురేందర్‌రెడ్డి



గురుస్వామి, ప్రతాపరెడ్డి గురుస్వామి, వెంకట్ రెడ్డి గురుస్వామి, సహార శ్రీనివాస్ గురుస్వామి, ఎదులాపూరం అశోక్ గురుస్వామి, పి ప్రభాకర్ గురుస్వామి, దామోదర్ గురుస్వామి, బ్రహ్మజీ గురుస్వామి, శివ గురుస్వామి, శ్రీనివాస్ గురుస్వామి, జయప్రకాష్ గురుస్వామిలతో పాటు అనేక మంది పాల్గొన్నారు. నాలుగు రోజుల పాటు జమ్మికుంట పట్టణంలో ఇంటింటా అయ్యప్ప 25 వసంతాలు కార్యక్రమాలు ఘనంగా జరుగనున్నాయి.

### చేయూత ఫౌండేషన్ (ఎన్‌జీవో) ఆధ్వర్యంలో

# జమ్మికుంట వాసులకు జాతీయ స్థాయి అవార్డు

జమ్మికుంట, ప్రభాత వార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేషనల్ అవార్డు సెలబ్రేషన్ 2024 రవీంద్ర భారతి హైదరాబాద్ లో నిర్వహించారు. దాదాపు సౌత్ రీజియన్ రాష్ట్రాల నుండి దాదాపు 30 మంది సభ్యులకు వివిధ రంగాల నుండి ప్రతిభ పురస్కారాలను అందుకున్నారు. ఈ వేదికపై చేయూత ఫౌండేషన్ ఎన్జీవో సభ్యులకు గతంలో కరోనా కాలంలో వారు చేసిన ఉచిత మాస్కుల పంపిణీ, ఉచిత అన్నదానం, నిరుపేదలకు పండ్లు, నిత్యావసరాల పంపిణీ, కరోనా రోగులకు ఉచిత మందుల పంపిణీ, కానిస్టేబుల్ మహిళా అభ్యర్థినులకు ఉచిత అల్పాహారం, టీ షర్ట్స్, స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ, మహిళా ఉపాధి కల్పనకు ఉచిత కుట్టు శిక్షణ, మొదలగు కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహించి నందుకుగాను ఎన్జీవో వ్యవస్థాపకుడు దూడపాక శ్రీనివాస్ కు ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా పురస్కార్ అవార్డు, జమ్మికుంటకు చెందిన స్వచ్ఛంధ సేవా సంస్థ సభ్యులు అబేద భాను, శిరీష లకు రాణి



రుద్రమదేవి సేవా పురస్కార్ జాతీయ స్థాయి అవార్డులు ముఖ్య అతిథులు అయిన రష్మీ ఠాకూర్ మిస్ ఏసియా ఇంటర్నేషనల్ మిస్ ది ప్లానెట్, దాసరి పార్వతి సరిగమ సింగర్ జీ తెలుగు ఫేమ్ కల్పన పొన్నం యూ ట్యూబర్, రాజుగాడు మూవీ డైరెక్టర్ సంజనా రెడ్డి, ఏపి ఉమెన్ కమిషన్ మెంబర్ రుకియా, మక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దినేష్ చెరిపెల్లి చేతుల మీదుగా అందుకున్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సమాజానికి సేవలు చేయాలని వారు కోరుతూ షీల్డ్, ప్రశంసా పత్రం, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని స్వచ్ఛంధ సంస్థ సభ్యులకు జాతీయ స్థాయి అవార్డు రావడం పట్ల వివిధ సంఘాల నాయకులు, ప్రముఖులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, సామాజిక వేత్తలు, యువకులు హర్షం వ్యక్తం చేశారు.

# సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలిక పాఠశాలలో విద్యార్థులకు భద్రత లేదు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి గ్రామంలో గల సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలను బుధవారం పిడిఎస్‌యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ సందర్శించి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా భవనం నిబంధనలకు విరుద్ధంగా ఉండడం వలన విద్యార్థులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని, వర్షం నీరు రావడం వలన దుర్వాసన వచ్చి విద్యార్థులు అనారోగ్యాలకు కూడా గురికావడం జరుగుతుందన్నారు. వంటగది నుంచి భోజనం తినే క్రమంలో విద్యార్థులు వెళ్ళే మార్గంలో ఎండ తీవ్రత వల్ల విద్యార్థులకు వడదెబ్బ తాకే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థుల



సంఖ్యకు అనుగుణంగా క్యాటరింగ్ సిబ్బందిని భర్తీ చేయాలని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లను పెంచాలని అన్నారు. విద్యుత్ తీగలు కూడా కింద వేలాడుతూ ఉన్నాయని, కరెంట్ షాక్ వచ్చే అవకాశాలు ఉన్నాయని, వాటిని సేఫ్టీ విధానంలో అమర్చాలని సూచించారు. సిసి కెమెరాలు కూడా పనిచేయడం లేదని, వెంటనే వాటిని మరమ్మతులు చేయించాలన్నారు. సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలకు సొసైటికి సంబంధించిన అధికారులు, ఆ యొక్క భవనాన్ని ఖాళీ చేసి అన్ని మౌళిక వసతులు ఉన్నటువంటి భవనానికి మార్చాలని సొంత భవనాన్ని నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు గుజ్జుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ వార్త

# ఈటలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జమ్మికుంట జడ్‌పిటిసి



జమ్మికుంట, ప్రభాత వార్త:

మాజీ మంత్రి ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం షామీర్‌పేట్ లోని ఆయన నివాసంలో బుధవారం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మాల్కాజ్‌గిరి నుండి అత్యధిక మెజార్టీతో ఈటల రాజేందర్ గెలుపు తథ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఎర్రం రాజు, సురేందర్ రాజు, ఇల్లంతకుంట మండల పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, ఇనగాల రత్నాకర్, బొంతల అమరేందర్, జక్కుల రమేష్, బుర్ర కరుణాకర్, అరవింద్, దేశిని రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మెగా క్యాంప్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు నేడు, రేపు 21, 22 తేదీల్లో యూనియన్ బ్యాంక్ ఆవరణలో మెగా క్యాంపు నిర్వహిస్తున్నట్లు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జమ్మికుంట శాఖ మేనేజర్ బి. దొరస్వామి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపులో యూనియన్ బ్యాంకులో ఖాతా లేని వారికి జీరో బ్యాలెన్స్ ఖాతా తెరవబడునని, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన స్కీం కింద నమోదు చేయబడునని ఆయన తెలిపారు. ఈ సదవకాశాన్ని, సౌకర్యాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న రాంబాబు

జమ్మికుంట, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖ ఆధ్వర్యంలో కెమెరా ఐస్ పేరిట హైదరాబాద్ కేబిఆర్ పార్కులో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో జమ్మికుంటకు చెందిన ఫోటో గ్రాఫర్ విజయగిరి రాంబాబు ద్వితీయ బహుమతి అందుకున్నారు. అటవీ సంపద వన్యప్రాణులు, పక్షులు తదితరాలను తన కెమెరాలో అద్భుతంగా నిక్షిప్తం చేసినందుకుగాను ఈ అవార్డు ప్రధానం చేశారు. అటవీ శాఖ ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ ఎంసీపర్గెన్, కన్జర్వేటర్ ఎం. శివాని దోగ్రా తదితరులు ఈ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఫోటోగ్రాఫర్లు, స్థానికులు, మిత్ర బృందం రాంబాబును అభినందించారు.



# నోటి వ్యాధులు రాకుండా దంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి

## సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే హరీష్‌బాబు

## ఐపిఎస్ పాఠశాలలో ఉచిత మెగా దంత వైద్య శిబిరం



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

మనిషి సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా ఉండాలంటే తరుచూ దంత వైద్య పరీక్షలు చేసుకోవాలని సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మణిదీప్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు ఇండియన్ పబ్లిక్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ మాటేటి కృష్ణ ప్రియతో కలిసి దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులు, తమ తల్లిదండ్రులు దంత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే హరీస్‌బాబు జ్యోతి వెలిగించి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మనిషి జీవితంలో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే దంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ముఖ్యంగా చిన్నారులకు చిరుతిళ్లు, అలవాట్లు అధికంగా ఉంటాయి కాబట్టి తల్లిదండ్రులు దంతాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. తల్లిదండ్రులు సైతం నోటి వ్యాధులు తలెత్తకుండా ఉండాలంటే తరుచూ దంత వైద్య పరీక్షలు చేసుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సైతం ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో దంత వైద్య కేంద్రాలను ఏర్పాటు చేసి వైద్యులను నియమించాలని అన్నారు. ఇందుకోసం భవిష్యత్‌లో అసెంబ్లీలో పోరాటం చేసి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. డైరెక్టర్ సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ ఇండియన్ పబ్లిక్ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన మణిదీప్ ఈ పాఠశాలను ఎంపిక చేసుకొని ఇక్కడ ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కౌన్సెలర్ దున్నపోతుల రాజయ్య, టిడిఎస్‌ఎ ఉపాధ్యక్షురాలు డాక్టర్ శ్రీజ, దంత వైద్యురాలు మహాలక్ష్మి, డాక్టర్ విగ్నేష్, ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 సివిల్ డిపార్ట్‌మెంట్, న్యూఫిల్టర్ బెడ్, సెక్టార్ 2 ఆలయ కమిటీ ఉద్యోగుల ఆహ్వానం మేరకు శ్రీ దుర్గామాత అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మనాలీ ఠాకూర్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు సాదారంగా వారికి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను సన్మానించారు. తదుపరి ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అమ్మవారిని కార్మికులకు ఆయురారోగ్యాలతో పాటు సుఖ సంతోషాలతోపాటు విధి నిర్వహణలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా కార్మికులందరికీ రక్షణగా వారిని కంటికి రెప్పలాగా కాపాడాలని అమ్మవారిని వారు కోరుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వహకులతోపాటు సింగరేణి యాజమాన్యం, ఉద్యోగులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# హెచ్‌డిఓకి ఫిట్ కమిటీ పరిచయం



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఓసిపి 3 బేస్ వర్క్‌షాప్ హెచ్‌ఓడికి, ఇంజనీర్లకు సింగరేణి గుర్తింపు సంఘం ఎఐటియుసి ఫిట్ కమిటీ పరిచయ కార్యక్రమం బుధవారం జరిగింది. హెచ్‌ఓడికి, ఇంజనీర్లకు ఫిట్ సెక్రటరీగా పూసాల సంపత్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలుగా కె.కుమారస్వామి, కె.కొమురయ్య, ట్రేడ్స్‌మెన్ కమిటీ సెక్రటరీ కె.కనకయ్య, బ్రాంచి ఎగ్జిక్యూటీవ్ మెంబర్ ఎస్.క్రిష్ణ, సేఫ్టీ కమిటీ మెంబర్ రాంకుమార్, మైన్స్ కమిటీ మెంబర్ రామయ్య, సెక్షన్ ఇన్‌ఛార్జిలు అశోక్ గౌడ్, శివకృష్ణ, మల్లయ్య, ఎం.శ్రీనివాస్, కె.రవి, జె.కుమారస్వామి, రాజేశ్వర్ రావు, నాయకులు దేవేందర్ సింగ్, మొగిలి, అనిల్ రెడ్డి, మోహన్ రెడ్డి, కె.ఆనంద్, కేశవులు, జి.ఆనంద్‌లను బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్, ఉపాధ్యక్షులు అన్నారావు, బ్రాంచి సహాయ కార్యదర్శులు బి.శ్యాంసన్, జి.సాంబశివ రావు, ప్రాజెక్ట్ సెక్రటరీ ఎజ్జె రాజయ్య తదితరులు పరిచయం చేశారు.

# వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆరాధన బ్రహ్మోత్సవాలు బుధవారం సాయంత్రం వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతి సంవత్సరం ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. సాయంత్రం అధ్యయన ఉత్సవం, తొళ్లకం, చందన గోష్టి కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలను ప్రారంభించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతాచార్యులు తెలిపారు. ఆరు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలకు భక్తులకు చలవ పందిళ్లు, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి తెలిపారు.

# బిఎస్‌పితో ప్రజల్లో పేరు పొందిన ఉష

## కన్న తల్లి లాంటి బిఎస్‌పి పార్టీపై వ్యాఖ్యలు అర్థరహితం



పెద్దపల్లి, ప్రభాతవార్త.

బిఎస్‌పితో ప్రజల్లో పేరు పొందిన దాసరి ఉష, పెద్దపల్లి జిల్లాలో బీఎస్పీ నాయకులు అందరూ ఖాళీ అయ్యారని చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని, ఆమె వ్యాఖ్యలను బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఇరికిల్ల రాజనర్సయ్య ఖండించారు. బీఎస్పీ జిల్లా కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీతో ప్రజల్లో గుర్తింపు పొందిన ఉష కన్న తల్లి లాంటి పార్టీపై అసత్య ప్రచారం చేయడం సరికాదని అన్నారు. పార్టీని మోసం చేసిన ఉషకు రాబోయే రోజుల్లో రాజకీయ జీవితం ఉండదని అన్నారు. ఉష కోసం నిజాయితీగా బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు పని చేశారని గుర్తు చేశారు. ఇకపై బీఎస్పీపై అసత్యపు ప్రచారం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అడ్వైజర్ పేగ నరేష్, ప్రధాన కార్యదర్శి మామిడిపల్లి కాంతయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ నక్క తిరుపతి, చిప్పకుర్తి శంకర్, జిల్లా మహిళా కో కన్వీనర్ కెఎల్.అనిత, పెద్దపల్లి నియోజక వర్గ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య, ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాతూరి అనిల్, పెద్దపల్లి టౌన్ అధ్యక్షులు రామిళ్ల శారద, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు, నాయకులు బొంకూరి సాగర్, కల్వల శ్రీను, బొంకూరి అన్వేష్, గాజుల సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తీసుకోవాల్సిన ఆరోగ్యపరమైన జాగ్రత్తలపై అవగాహన



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త

సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ ఆదేశాల మేరకు ఏరియా ఆసుపత్రి వైద్య ఆరోగ్య శాఖ డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో ఓసిపి 3 ఉద్యోగులకు వేసవి కాలంలో తీసుకోవాల్సిన ఆరోగ్యపరమైన జాగ్రత్తలపై ఏరియా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మజా కిషోర్ బుధవారం అవగాహన కల్పించారు. వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బ యొక్క లక్షణాలు, వడదెబ్బ తగిలినప్పుడు ప్రథమ చికిత్స గురించి వివరించారు. ఎండలోకి వెళ్తున్నప్పుడు లేత రంగు దుస్తులు, తలకు టోపి లేదా తల పాగా ధరించాలని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్యక్రమంలో గని మెనేజర్ డి.రమేష్, రక్షణాధికారి భరత్ కుమార్, వెల్ఫేర్ ఆఫీసర్ సురేందర్, ఫిట్ సెక్రటరీ ఎజ్జ రాజయ్య, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# అడిషనల్ డిసిపిని మర్యాదపూర్వకంగా కలిసిన ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర అడిషనల్ డిజిపి బి.శివధర్ రెడ్డిని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆయన కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఆయన వెంట ఐఎన్‌టియుసి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నర్సింహ రెడ్డి, ఐఎన్‌టియుసి సెంట్రల్ క్యాంపెనింగ్ ఇన్‌ఛార్జి వికాస్ కుమార్ యాదవ్ ఉన్నారు.



# రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గంలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో రామగుండం తహశీల్దార్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అధ్యఓతన సమావేశం నిర్వహించారు. ఓటరు నమోదు, మార్పులు చేర్పులు, బిఎల్‌ఓల ఇంటింటి సర్వే, నూతన ఓటర్ కార్డుల పంపిణీ అంశాలపై పార్టీ ప్రతినిధులతో చర్చించారు. కార్యక్రమంలో తహశీల్దార్ కుమారస్వామి, అంతర్గాం తహశీల్దార్ రాంమోహన్, పాలకుర్తి తహశీల్దార్ జ్యోతి, డిప్యూటీ తహశీల్దార్లు ఎం.తిరుపతి, ఎన్.విజయ్ తదితరులున్నారు.



## ఘనంగా ప్రపంచ పిచ్చుకల దినోత్సవం



ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలోని వివేకానంద స్కూల్ లో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటి తహశీల్దార్ సిహెచ్ అనిల్ కుమార్ ముఖ్య అతిధిగా హజరై వారు మాట్లాడుతూ... పర్యావరణంలో ప్రతి ప్రాణి స్వేచ్ఛగా జీవించే అధికారం ఉందని, వాటిని కాపాడే బృహత్తర కార్యక్రమం మానవాళి పై ఉందని, రేడియేషన్ ప్రభావంతో సెల్ టవర్ల యొక్క ప్రభావం వలన కొన్ని జీవులు అంతరించి పోకుండా ఉండాలి కాబట్టి వాటిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, పాల్గొన్న ప్రముఖులకు పిచ్చుకలపై అదే విధంగా తేనెతీగలు, తదితర పక్షులపై పూర్తి అవగాహన కల్పించారు. అలాగే హజరైన అందరికి రానున్న ఎండకాలం దృష్ట్యా పిచ్చుకలకు, తదితర పక్షులకు నీటి కొరత ఉండేందుకు మట్టి చిప్పలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి మెరుగు భీష్మాచారి, మండల అధ్యక్షులు డాక్టర్ కొంద్ర వేణు, ఉపాధ్యక్షులు డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి క్యాతం వెంకటేశ్వర్లు, మెరుగు సారంగం, బోడకుంట రామచంద్రం, అప్పని స్వామి, క్యాతం మల్లేశం, రామడుగు వెంకటేష్, తుమ్మ మధుకర్, అల్లం సతీష్, కె. భాగ్యలక్ష్మి, మేరకు దేవకి, వివేకానంద స్కూల్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటి తహశీల్ధార్ అనిల్ ను ఘనంగా సన్మానించారు.

## కాంగ్రెస్ చేరిన కౌన్సిలర్ జాగిరి శైలు



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల పట్టణంలోని 16వార్డు కౌన్సిలర్లు జాగిరి శైలు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నేరళ్ల శ్రీకాంత్ బుధవారం కాంగ్రెస్ పార్టీలోకి పార్టి ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి పార్టీ కండువ కప్పి అహ్వానించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేయడంపై నాయకులు కార్యకర్తలు పార్టీలోకి చేరడం జరుగుతుందని అన్నారు. వార్డు అభివృద్ధి ధ్యేయంగా పార్టీలోకి చేరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, వైద్యశివ ప్రసాద్, భీమావరం శ్రీనివాస్,

## అంగన్‌వాడీలో పోషణ్ అభియాన్



పాలకుర్తి, ప్రభాత వార్త:

అర్హులైన ప్రతి మహిళలు, చంటి పిల్లల తల్లులు అంగన్‌వాడీ సేవలను విని యోగించుకుని ఆరోగ్య వంతమైన జీవితాన్ని పొందాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయ పేర్కొన్నారు. బుధవారం పాలకుర్తి మండలం కన్నాల అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్, పోషణమాసం, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. గర్భిణీలు తీసుకోవాల్సిన పోషక నియామాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రసాన, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు శోభ రాణి, ఉమ, హేమలత, శకుంతల, శారద, రత్నకుమారి, వసంత, రజిత, స్రవంతి పాల్గొన్నారు.

## ఫార్మసీ విద్యార్థులకు అవగాహన...

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

మండలంలోని రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరీ ఫార్మసీ కళాశాలలో యూనీవర్సీటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ డి.బి రమణాచారి కెపాసిటీ బిల్డింగ్ ఫర్ డిస్కవరి ఆఫ్ సస్టేనిఎబుల్‌క్యాటాలీటీ రియాక్షన్స్ అను అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వివిద రకాల రసాయనిక చర్యలు మరియు ఉత్ప్రేరకాల గురించి క్లుప్తంగా వివరించారన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉత్పత్తి తేవడానికి ఈరసాయనిక చర్యలు ఏవిదంగా ఉపయోగపడుతాయని అవి ఫార్మసీ రంగంలో ఎంతో అవసవరమన్నారు. అలాగే సాయన శాస్త్రంలో జరిగే వివిధ పరిశోధనల గురించి తెలుపుతూ నోబెల్ బహుమతి అవార్డు గ్రహితలు వారి ఆలోచన విధానం ఎలా ఉంటుందో అవి ఆధునికవిజ్ఞానానికి ఎలా ఉపయోగపడుతాయని విద్యార్థులు పరశోదన రంగంలో చురుకుగా పాల్గోనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్లు ప్రకాష్‌రెడ్డి ,వినోద్, ప్రిన్సిపాల్స్ యం శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, ఆర్. రామకృష్ణ, కో ఆర్డినేటర్, శ్రావన్‌కుమార్ ,డాక్టర్ సంద్యాతదితరులు పాల్గోన్నారు..

## స్కూటీని ఢీకొన్న లారీ ఇంటర్ యువతీ మృతి




సుల్తానాబాద్, ప్రభాతవార్త.

లారీ స్కూటీని ఢీకొట్టిన ఘటనలో ఇంటర్ విద్యార్థి యువతీ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... బంధువుల కథనం ప్రకారం మండలంలోని కాట్నపల్లికి చెందిన ఎనుకుంట్ల హనూష (17) కరీంనగర్‌లోని తన బాబాయి ఇంటికి వెళ్లి తిరిగి కాట్నపల్లికి తన బాబాయి కుమారుడైన భాను ప్రకాష్ అన్నతో కలిసి స్కూటీపై వస్తుండగా, కరీంనగర్ నుంచి రామగుండంకు వెళ్తున్న లారీ దుబ్బపల్లి గ్రామ స్టేజీ సమీపానికి రాగానే స్కూటీని ఢీకొట్టగా, హనూష స్కూటీపై నుంచి కింద పడి లారీ వెనుక టైర్ కింద పడటంతో తల నుజ్జునుజ్జు అయ్యి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి తండ్రి రవి గతంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ శ్రావణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

## కేఎన్ఎం కళాశాలకు ఉషపథకం కింద రూ.5కోట్లు మంజూరు

*మిర్యాలగూడ, మార్చి 20 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీకళాశాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.5కోట్ల పిఎం ఉషనిధులు మంజూరు చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బండి బిక్షమయ్య బుధవారం తెలిపారు. ఈ నిధులతో అన్ని హంగులతో అధునాతన భవన నిర్మాణం చేపట్టి పూర్తి స్థాయిలో మౌలికవసతులు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. లైబ్రరీ, సెమినార్‌హాల్, స్పోర్ట్స్, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ గదులు ప్రత్యేకంగా నిర్మిస్తామన్నారు. నిధుల మంజూరుకు సహకరించిన ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, ఉష ప్రాజెక్ట్ అధికారి సంధ్య, ప్రొఫెసర్ రాజేందర్‌సింగ్, యాదగిరి తదితరులకు అభినందనలు తెలిపారు

## కురుమ సంఘం మండల సహాయ కార్యదర్శిగా పెరపు శ్రీశైలం

*ఆలేరు ప్రభాతవార్త:*

ఆలేరు మండల కేంద్రం మంతపురి గ్రామానికి చెందిన పెరపు శ్రీశైలంకు ఇటీవల ఆలేరు మండల కురుమ సంఘం సహాయ కార్యదర్శిగా పెరపు శ్రీశైలం ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా ఎన్నికకు సహ కరించిన వారందరికీ తెలిపారు. ఆలేరు మండల అధ్యక్షులకు సహకరిస్తూ, కురుమ సంఘం బలోపేతం కృషి చేస్తానని, ఆలేరు కురుమ సంఘం సమస్యల కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు.

# చొప్పదండి వార్త



## ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి నియోజక వర్గాలతో పాటు రాష్ట్రంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని, రెవెల్లి, పెద్దకుర్మపల్లి గ్రామాలలోని గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన ఎల్లమ్మతల్లి పట్నాలలో హజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. దైవభక్తిని కలిగి ఉంటే మానసిక ప్రశాంతత ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌గుర్రం నీరజ భూంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, జిల్లా కిసాన్ సెల్ అద్యక్షులు పురం రాజేశం, జిల్లా కాంగ్రెస్ మహిళా అద్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి, జిల్లా బిసి సెల్ అద్యక్షులు పులి అంజనేయులు గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తూరి మహేష్, ఎంపిటిసి కుకట్ల తిరుపతి, కౌన్సిలర్లు కొట్టె అశోక్, గౌడ సంఘం అద్యక్షులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, నాయకులు మునిగాల సుధాకర్ గౌడ్, ముద్దసాని రంగన్న, మునిగాల చందు, కడారి శంకర్, మునిగాల రాజేందర్, సత్తు శ్రీనివాస్, కనుమల్ల రాజశేఖర్, పెద్ది రాజేందర్, తోడేటి విద్యాసాగర్, ఆకుల సురేష్, కళ్యాణపు శ్రీనివాస్, నల్లాల అఖిల్, రమణారెడ్డి, కొత్తూరి ఆజయ్, పెరుమాండ్ల రవీందర్, కుకట్ల రాజేష్, బీరయ్య, మొగిలి రమేష్, చిలుక సంజీవ్, కొలపురి శ్రీకాంత్, బొడిగే తిరుపతి, తదితరులు పాల్గోన్నారు.

## అర్హులైన ఎస్‌జిటిలకు ప్రమోషన్లు కల్పించాలి

- రాష్ట్ర అధ్యక్షులు అలుమల్ల అనిల్‌కుమార్ రెడ్డి



చొప్పదండి ప్రభాతవార్త:

బాషా పండితులు వ్యాయమ ఉపాధ్యాయుల అప్‌గ్రేడేషన్‌లో అర్హులైన ఎస్‌జిటిలకు ప్రాధాన్యత కల్పించి ప్రమోషన్‌లను ఇవ్వాలని ఎస్‌జిటి ఫోరం రాష్ట్ర అధ్యక్షులు అలుమల్ల అనిల్‌కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాందాస్, శ్రీరామదాసు అన్నారు. పండిట్, పిఇటి పోస్టుల అప్‌గ్రేడేషన్ విషయంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పు మూలంగా ఏర్పడిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే అందరికి న్యాయం జరిగేలా జిఒ 11,12 లకు చేసిన సవరణలను రద్దు చేసి నూతనంగా కామన్ సీనియరిటి ప్రతిపాదికగా ఎస్‌జిటిలకువీలు కల్పిస్తూ అవకాశం కల్పించాలని అన్నారు. అలాగే 3వ కేటగిరి నుండి, 2వ కేటగిరి ప్రమోషన్ పొందే ఏ ఉపాధ్యాయుడైనా, ఏ ప్రమోషన్‌కు అయిన అవకాశం కల్పించేవిధంగా నూతన చట్టాలు తీసుకువచ్చి సమన్వయం చేయాలని ఎస్‌జిటి ఫోరం డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. లేకుంటే కొన్ని వర్గానికే న్యాయం జరిగే విధంగా ఉన్న ప్రస్తుత డివిజన్ బెంచ్ తీర్పు వల్ల విద్యాశాఖలో అత్యదికులుగా ఉండి తమ అముల్యామైన సేవలు అందిస్తున్న ఎస్.జిటి. వర్గం తీవ్ర అసంతృప్తికి లోనౌతారని అన్నారు. సత్వరమే ప్రమోషన్‌లను కల్పించాలని డిమాండ్ చేశారు.

## శాంతి భద్రతల పరిరక్షణ మనందరి బాధ్యత

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా చర్యలు
మంథని సిఐ వెంకటేశ్వర్లు
ముత్తారం పోలీస్ స్టేషన్, పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సిఐ



**ముత్తారం, ప్రభాతవార్త:**
శాంతి భద్రతల పరిరక్షణ మనందరి బాధ్యత, ప్రజలు పోలీసులకు సహకరించాలని మంథని సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ముత్తారం పోలీస్ స్టేషన్, ముత్తారం మండలంలో ముత్తారం, ఓడేడు, అడవీ శ్రీరాంపూర్ గ్రామాల్లోని ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీసుల వివరాలు, వారి పని తీరును అడిగి తెలుసుకున్నారు. పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా మెదలాలని, వారి సమస్యను తెలుసుకొని, సత్వర పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు, హెడ్ కానిస్టేబుల్ మధునయ్య, కానిస్టేబుల్స్ విజయ్, అశోక్ తదితరులున్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షునిగా కొలిపాక నర్సయ్య

జిల్లా మత్స్య శాఖ అభివృద్ధికి కృషి చేస్తా



**పెద్దపల్లి, ప్రభాతవార్త:**
మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పెద్దపల్లి జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అసిస్టెంట్ రిజిస్ట్రార్ రాంమోహన్ ప్రకటించారు. బుధవారం జిల్లా కేంద్రంలో నందన గార్డెన్‌లో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా కొలిపాక నర్స య్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా బొజ్జం సారయ్య, డైరెక్టర్లుగా అయిలవేని వీరస్వామి, కందుల శ్రీనివాస్, చిట్ల శ్రీనివాస్, తాళ్ల తిరుపతి, పెద్దపల్లి సుజాత, పోతరబోయిన క్రాంతి కుమార్, పోలవేని మొండయ్య, బోయిరి శ్రీకాంత్, రేండ్ల కోటయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడిగా కొలిపాక నర్స య్య, నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. తన ఎన్నికకు సహకరించిన డైరెక్టర్లకు అధ్యక్షుడు కొలిపాక నర్స య్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని సంఘం సభ్యులు నర్స య్యను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సెలర్ కొలిపాక శ్రీనివాస్, నాయకులు కొలిపాక చిరంజీవి, కొలిపాక సంపత్, పిడుగు సంపత్, చుంచు సదయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:**
ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామానికి చెందిన జంకె రామ లచ్చవ్వ, జంకే మధు కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



## ఘనంగా ఎల్లమ్మ తల్లి మునిరాజుల కళ్యాణ మహోత్సవం



**జూలపల్లి, ప్రభాతవార్త :**
జూలపల్లి, అబ్బాపూర్ గ్రామాలలో గుంటి, నిట్టు వారి కుటుంబ, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లి మునిరాజుల కళ్యాణమును ఒగ్గు, కచ్చు పూజారులు ఘనంగా నిర్వహించారు. తరతరాల నుంచి వస్తున్న ఆచార సంప్రదాయాల కనుగుణంగా ఈ కళ్యాణం నిర్వహిస్తాన్నమని కమిటీ సభ్యులు తెలియజేశారు. మాజీ గ్రామ సర్పంచ్ నర్సి ంగ్ యాదవ్, కొమ్మ పోశాలు, గుంటి ఐలయ్య, గుంటి శంకర్, కొమురయ్య, అంజయ్య, రాములు, గుంటి అయిలయ్య, అశోక్, శంకర్, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## పోయిన వారి జ్ఞాపకాలు మరువలేనివి... ఎమ్మెల్యే మక్కాన్ సింగ్



**పాలకుర్తి, ప్రభాత వార్త:**
మన ఎదుగుదలలో తోడునీడగా ఉండి మన కొరకు ఎంతో చేసిన వారు మన నుంచి దూరమైనప్పుడు వారి జ్ఞాపకాలు మర్చిపోవడం సాధ్యం కాదని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ కేశవరం సిమెంట్ ఫ్యాక్టరీ ప్లాంట్ హెడ్ మందల శ్రీనివాస్‌రెడ్డి ని పరామర్శించారు. ఇటీవల ప్లాంట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి తల్లి మృతి చెందారు. దీంతో ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డితో మృతురాలి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అలాగే శ్రీనివాస్ రెడ్డిని పెద్దపల్లి ఏసిపి గజ్జికృష్ణ పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్, ఇతర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఆకతాయిలా ఆగడాలను అరికట్టడానికే షీ టీమ్స్

**పాలకుర్తి, ప్రభాత వార్త:**
పోకిరీల ఆకతాయిలా ఆగడాలను అరికట్టేందుకే షీ టీమ్స్ ఏర్పాటు చేసినట్టు జిల్లా మహిళా సాధికారిక కమిటి నాయకురాలు అరుణ అన్నారు. బుధవారం మండలంలోని కన్నాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన షీ టీమ్స్ అవగాహన కార్యక్రమంలో అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హజరైనా విద్యార్థులను, మహిళలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ... మహిళలకు షీ టీమ్స్ ఒక రక్షణ కవచమని అన్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందికర పరిస్థితి ఎదురైనప్పుడు 100 కు డయల్ చేయాలని ఆమె అన్నారు. చిన్నపాటి సమస్యకి అధైర్య పడవద్దని ఆమె అన్నారు. మహిళలను వేధించినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు, విద్యార్థినీలు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

**వేములవాడ, కోనారావుపేట, చందుర్తి, రుద్రంగి, బోయినపల్లి, వేములవాడ రూరల్**

## రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం



**గోదావరిఖని, ప్రభాతవార్త:**
గుర్తింపు పొందిన రామగుండం నియోజక వర్గంలోని రాజకీయ పార్టీ నాయకులతో తహశీల్దార్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అధ్యక్షతన బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, బిఎల్ఓల ఇంటింటి సర్వే, నూతన ఓటర్ కార్డుల పంపిణీ అంశాలపై పార్టీ ప్రతినిధులతో చర్చించారు. కార్యక్రమంలో తహశీల్దార్ కుమారస్వామి, అంతర్గాం తహశీల్దార్ రాంమోహన్, పాలకుర్తి తహశీల్దార్ జ్యోతి, డిప్యూటీ తహశీల్దార్లు ఎం.తిరుపతి, ఎన్.విజయ్ తదితరులున్నారు.

## మహిళలకు అంగన్‌వాడీ కేంద్రం పుట్టినిల్లు లాంటిది : సిడిపిఓ కవిత



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
మహిళలకు అంగన్‌వాడీ కేంద్రం పుట్టినిల్లు లాంటిదని పెద్దపల్లి సిడిపిఓ కవిత అన్నారు. మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా గౌరెడ్డిపేట అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె పోషకాహారం, అంగన్‌వాడీ సేవలు, ఎనిమియా గర్భవతులు, బాలింతలు తీసుకునే జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం సిడిపిఓ చేతుల మీదుగా శ్రీమంతాలు, అన్న ప్రసాదాలు, అక్షరాభ్యాసాలు జరిపించారు. అనంతరం సూపర్ వైజర్ పుష్ప మాట్లాడుతూ గర్భవతులకు, బాలింతలకు ఆరోగ్య సూచనలు ఇచ్చారు. ఐరను, ఫోలిక్ యాసిడ్ వంటి మాత్రల ఉపయోగాలు చెప్పారు. మహిళా సాధికారత కేంద్రం నుంచి జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారం, బాలింతలకు శ్రీమంతాలు, అన్నప్రసాదం, అక్షరాభ్యాసం వంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు. ఫోక్సో చట్టం 2013 గురి ంచి, బేటీ బచావో, బేటీ పడావో ముఖ్యఉద్దేశం, లింగ వివక్షత, ఆడ పిల్లలకు సుకన్య సంవృద్ధి, లేబర్ కార్డు ఉపయోగాలు తదితర వాటిపై వివరించారు. కార్యక్రమంలో సెక్రటరీ ప్రకాష్, అంగన్‌వాడీ టీచర్లు శకుంతల, శ్రీదేవి, రమ, మహిళలున్నారు.

## నూకపల్లిలో మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండలం నూకపల్లికి చెందిన సైదుల వంశీ(23) అనే వ్యక్తి బుధవారం ఇంట్లో ఫ్యాన్ కి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. వంశీకి గత రెండేళ్ళ క్రితం ఓబులాపూర్ గ్రామానికి చెందిన ఓ యువతీతో వివాహం కాగా సంవత్స రం క్రితం మనస్మర్థలు వచ్చి విడాకులు తీసుకున్నప్పటి నుండి మనస్థాపం చెంది ఒంటరితనంతో బాధపడుతుండేవాడని, ఈ క్రమంలో వంశీ తన రూమ్ లో ఫ్యాన్ కి ఉరి వేసుకుని చనిపోయి ఉన్నట్లు తండ్రి సైదులు రాజయ్య గమనించి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ కృష్ణ కుమార్ తెలిపారు.

# మంథని మండలంలో గుడుంబా ప్యాకెట్ల జోరు

## గ్రామాల్లో విచ్చలవిడిగా అమ్మకాలు... పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు



మంథని - ప్రభాతవార్త

మంథని మండలంలో మళ్లీ గుడుంబా ప్యాకెట్ల విక్రయాలు జోరందుకున్నాయి. గ్రామాల్లో ఎక్కడ చూసినా గుడుంబా ప్యాకెట్లు దర్శనమిస్తున్నాయి. మండలంలోని కన్నాల, నాగారం, గుంజపడుగు ఎక్లాస్‌పూర్, రచ్చపల్లి, సూరయ్యపల్లి, మంథని పట్టణంలోని పలు ప్రాంతాలతో పాటు పలు గ్రామాల్లో విచ్చలవిడిగా గుడుంబా విక్రయాలు సాగుతున్నాయి. ఇటీవల సమ్మక్క జాతర అనంతరం గుడుంబా తయారీ మరింత పెరిగిపోయింది. సమ్మక్క జాతర పేరుతో కొంతమంది వ్యాపారులు గుడుంబాకు సంబంధించిన బెల్లం విక్రయాలను విచ్చలవిడిగా చేయటంతో పాటు గుడుంబాకు అవసరమైయ్యే వస్తువులు సైతం ఎక్కడపడితే అక్కడ విరివిగా లభ్యం కావటంతో గుడుంబా తయారీదారులు గడుంబాను తయారుచేస్తున్నారు. తయారు చేసిన గుడుంబాను ప్యాకెట్ల రూపంలో తయారు చేసి అధికారుల కంట పడకుండా మండలంలోని పలుగ్రామాలకు తరలించి విక్రయిస్తున్నారు. గుడుంబా తయారీ దారులు రహస్యంగా తయారుచేసిన గుడుంబాను ప్యాకెట్ల రూపంలో తయారు చేసి వాటిని అనుమానం రాకుండా వాటర్ ప్యాకెట్ల మాదిరిగా విక్రయిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో మంచినీల్ల ప్యాకెట్ల మాదిరిగా గుడుంబా ప్యాకెట్లను విక్రయిస్తున్నారు. దీనితో మళ్లీ గ్రామాల్లో విచ్చలవిడిగా గుడుంబా తయారీ, అమ్మకాలు జరుగుతున్నాయి. ఎక్సైజ్ అధికారులు ఇప్పటికైన స్పందించి గుడుంబా తయారీకి



ఉపయోగించే బెల్లం విక్రయాలపైన చర్యలు తీసుకుంటూ అదేవిధంగా గ్రామాల్లో గగుంబా తయారీ, విక్రయాలు జరుగకుండా కట్టుడిట్టమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కార్మికశాఖ సంక్షేమ పథకాల కోసం మీసేవా ద్వార ధరఖాస్తులు చేసుకోవాలి

## అసిస్టెంట్ లేబర్ అధికారిణి హేమలత

మంథని - ప్రభాతవార్త

కార్మికశాఖ ద్వార అమలు అవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం అర్హులైన లబ్ధిదారులు మీసేవా ద్వార ధరఖాస్తులు చేసుకోవాలని ఆన్‌లైన్‌సెంటర్ల ద్వార దరఖాస్తులు చేసుకోవడం ఉండదని మంథని అసిస్టెంట్ లేబర్ అధికారిణి హేమలత తెలిపారు. లబ్దిదారులు మీసేవా ద్వార దరఖాస్తులు చేసుకున్న ధరఖాస్తు పారాలను ఏలాంటి మద్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా కార్మిక శాఖ కార్యాలయంలో అందించాలని ఆమె కోరారు. కార్మిశాఖ పరంగా అమలు అవుతున్న సంక్షేమ పథకాల మంజూరు ఏలాంటి పక్షపాత ధోరణి ఉండదని పారదర్శకంగా అర్హులైన వారందరికి



సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. అదే విధంగా మంథని కార్మికశాఖ పరిధిలో ఏలాంటి మద్యవర్తులు లేరని మద్యవర్తులు వద్దకు లబ్దిదారులు వెళ్లకూడదని ఆమె అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు నూతన ధరఖాస్తుకు కేవలం రూ.110 మీసేవాలో చెల్లించి నమోదు చేసుకోవాలని అదే విధంగా నమోదు అయిన కార్మికకులు ప్రతి 5సంవత్సరాలకు ఒకసారి పునరుద్దరించు కోవాలనానరు. మంథని కార్మిక శాఖలో అవినీతి జరుగుతుందని కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలు పూర్తిగా అవాస్తమని ఆమె అన్నారు.

# అల్ట్రా సౌండ్ స్కాన్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని లక్ష్మినగర్‌లోని శ్రీ సాయి ఆదిత్య పిల్లల ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అల్ట్రా సౌండ్ స్క్యాన్ సెంటర్ ప్రారంభోత్సవం బుధవారం జరిగింది. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, పిల్లల వైద్య నిపుణులు, రేడియాలజిస్ట్ డాక్టర్ సంధ్యారాణి, వైద్యులు దామెర అనిల్ కుమార్, క్యాస శ్రీనివాస్, మోహన్ రావు, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్, తిప్పారపు శ్రీనివాస్, కాల్వ లింగస్వామి, రాజేష్ శర్మ, సింహాచలం, చంద్రమౌళి, శేఖర్, రమేష్, పవన్ తదితరులున్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన ఇపి ఆపరేటర్లు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఓసిపి 3లో పని చేసే ఇపి ఆపరేటర్లు బుధవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా వారికి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



# స్కిల్ డెవలప్‌మెంట్ నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దరఖాస్తు గడువు పెంపు




గోదావరిఖని, ప్రభాతవార్త.

ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దరఖాస్తు గడువును ఈ నెల 30 వరకు పొడగించనున్నట్లు ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ తెలిపారు. నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో ఉచిత శిక్షనకు సంస్థ ఇచ్చిన గడువు ఈ నెల 15తో ముగిసిందని తెలిపారు. సింగరేణి పరిసర ప్రాంత యువత విజ్ఞప్తి మేరకు ఈ నెలాఖరు వరకు పెంచినట్లు వారు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో మొత్తం 38రకాల వృత్తి విద్య కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందులో కాస్మోటాలజీ, బ్యూటిషియన్, టైలరింగ్, డ్రోన్, సోలార్, సెల్ టెక్నిషియన్, టూవీలర్ మెకానిక్, ఆర్క్ అండ్ గ్యాస్ వెల్డింగ్, కంప్యూటర్ డిటిపి, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి కోర్సుల్లో శిక్షణ ఇస్తామని అన్నారు. ఆసక్తి కలిగిన 18-42 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న నిరుద్యోగులు అర్హులని చెప్పారు. కాస్మోటాలజీ కోర్సుకు విద్యార్హత అవసరం లేదని, ఇతర కోర్సులకు డిగ్రీ, డిప్లమా, ఐటి, పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని అన్నారు. ఒక్కో బ్యాచ్ 20 మంది చొప్పున శిక్షణ ఇస్తామని అన్నారు. దరఖాస్తులను సమీపంలోని ఆర్జీ 1 జివిటిసి కార్యాలయంలో నేరుగా అందించాలని తెలిపారు.

# చందుర్తిలో వాహనాల తనిఖీ

చందుర్తి, ప్రభాతవార్త.

పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంలో పోలీసులు బుధవారం రాత్రి వాహనాల తనిఖీలు చేపట్టారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలు, కార్లను క్షుణ్ణంగా తనిఖీ చేసి వదిలి పెట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సందర్భంగా 50వేల రూపాయలకు మించి తీసుకు వెళ్లరాదని అన్నారు.



# మంథని వార్త

మంథని, మంథని ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి

# మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులను సన్మినించిన కిసాన్ చైర్మన్ దంపతులు



మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రి రమ సురేష్‌రెడ్డి దంపతులను బుధవారం కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి దంపతులు సన్మానించారు. మంథని మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన రమ సురేష్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సురేందరర్‌రెడ్డి మాట్లాడుతూ మంథని మున్సిపాలిటి రమ సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్‌బాబు అండదండలతో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్మంలో కాంగ్రెస్ నాయకులు పనకంటి శ్రీధర్, చొప్పకట్ల శ్రీకాంత్, ముస్కుల వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

# మండలంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు



మంథని రూరల్ - ప్రభాతవార్త

మండలంలోని లక్కేపూర్, కాకర్లపల్లి, సూరయ్యపల్లి గ్రామాల్లో బధవారం డిఎల్‌పివో శంకర్ ఎంపివో ఆరిఫ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ గ్రామాల్లోని ప్రజలు విషజ్వరాల బారిన పడి ఇబ్బందులు పడుతున్నట్లు పత్రికల్లో వార్తలు వచ్చిన నేపథ్యంలో అధికారులు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యాక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా ఎఎన్ఎంలు ప్రజల ఆరోగ్య గురించి తెలుసుకుని అవసరమై వారికి మందులు అందించారు.

# లక్కీడ్రా ద్వారా బహుమతుల పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రోమోర్ రైతు సంబురాల్లో భాగంగా రైతులకు నిర్వహించిన లక్కీ డ్రాలో గెలుపొందిన రైతులకు బుధవారం పెద్దపల్లి జిల్లా చందపల్లి గ్రామంలో బహుమతులు పంపిణీ చేశారు. 8 మంది రైతులు లక్కీ డ్రాలో బహుమతులు సాధించగా, వారికి టివిఎస్ మోపేడ్స్‌ను కంపెనీ సీనియర్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి తన చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో 250 మంది రైతులు, ఎరువుల డీలర్లు, కంపెనీ ప్రతినిధులు, కౌన్సెలర్ కుమార్, సీనియర్‌జోనల్ మెనేజర్ సజన్ కుమార్, సీనియర్ మెనేజర్ ప్రీతం స్వామి, డాక్టర్ సుధాకర్ రెడ్డి, సీనియర్ అగ్రానమిస్ట్ వినోద్, జిల్లా మెనేజర్లు రాహుల్, రాజేష్, సురేష్,పృథ్వీ పాల్గొన్నారు.



# శుద్ధ జలాలు అందక ఇబ్బంది పడుతున్న గ్రామాల ప్రజలు

పెన్‌పహాడ్,20మార్చి,ప్రభాతవార్త:



గత ప్రభుత్వం వేల కోట్లు వెచ్చించి రాష్ట్రంలోని ప్రజలకు శుద్ధ జలాలు అందించి ఫ్లోరిన్ మహమ్మారిని పారద్రోలడానికిక ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ మంచినీరు వృధా అవుతోంది.ప్రతి రోజు ఇదే తంతు జరుగుతున్న ప్రధాన పైపులైన్ ద్వారా లీకేజ్ జరిగి గ్రామాల ప్రజలకు త్రాగునీరు అందక వేసవికాలం కావడంతో త్రాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న ప్రజలకు శుద్ధ జలాలు అందించడంలో సిబ్బంది పూర్తిగా విఫలం అయ్యారు.పెన్‌పహాడ్ గ్రామంలోని చౌడమ్మగుండ్ల వెనుక మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ ఏర్పాటు చేసిన గ్యాస్ పైప్ వద్ద వ్యవసాయ మోటార్ కంటే అధికంగా వాటర్ లీకేజ్ అవుతోంది.ఇంత జరుగుతున్నా సంబందిత సిబ్బంది పట్టించుకోకపోవడం గమనార్హం.ఈ లీకేజి కారణంగా కింది గ్రామాలకు త్రాగునీరు అందకపోవడంతో అవస్థలు పడుతున్నారు.ఈ విషయాన్ని సంబందిత అధికారులకు తెలియజేసినప్పటికీ పట్టించుకోవడంలేదని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇలాంటి సిబ్బందిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని,వృధా అవుతున్న మంచినీటిని ఆపేయాలని, లీకేజి పైపుల మరమ్మత్తులు చేపట్టాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# బిఎస్పీని వీడేదిలేదు

## ..మండల ఇన్చార్జ్ రణపంగ శ్రవణ్ పూలే

పెన్‌పహాడ్,20 మార్చి,ప్రభాతవార్త:



బహుజన సమాజ్ వాది పార్టీని వీడే ప్రసక్తి లేదని ఆ పార్టీ మండల ఇన్చార్జ్ రణపంగ శ్రవణ్ పూలే అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు డా.ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ రాష్ట్ర అధ్యక్ష పదవికి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరి సంగతి తెలిసిందేనని ,ఈ రాజీనామా నేపథ్యంలో మండలంలోని బిఎస్పీ కార్యకర్తలు,నాయకులు అయోమయానికి గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు.ప్రవీణ్‌కుమార్ వెంట ఏ పార్టీలో చేరనని ఆయన తెలిపారు.దొరల జెండాలు మోసే దుస్థితి కరుడుగట్టిన బహుజనకారులకు ఉండదని ఎట్టిపరిస్థితుల్లో కూడా బహుజన సమాజ్‌పార్టీని వీడి ఏ ఇతర పార్టీల్లో చేరేదిలేదన్నారు. మహనీయులు పూలే, అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తానని అన్నారు.బహుజన సమాజ్ పార్టీ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు,కార్యకర్తలు రానున్న పార్లమెంటు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# అనుమతి లేని నగదు పట్టివేత

పెన్‌పహాడ్,20మార్చి,ప్రభాతవార్త:

సరైన ఆధాలు లేకుండా నగదును తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బుధవారం సాయంత్రం మండల పరిధిలోని ధూపాడ్ గ్రామ శివారులో వాహన తనిఖిలు నిర్వహిస్తుండగా,పొనుగోడు గ్రామస్తులు ఆటోలో మోతే వెళ్లి వస్తుండగా,వారిని తనిఖీ చేయగా వారి వద్ద 94,200 రూపాయలు ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ రవీందర్ మాట్లాడుతూ ఎలక్షన్‌కోడ్ అమల్లో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేకుండా 50 వేల రూపాయలకు మించి అధిక మొత్తంలో డబ్బులు తీసుకెళ్లకూడదని తెలిపారు.నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసు కుంటామన్నారు.లు కాట్ల వెంకన్న,మామిడి లింగయ్య,యర్రగాని నారాయణ,ఉయ్యాల మల్బారు, యర్రగాని శ్రీను, పాండయ్య, యర్రగాని ఉపేందర్,లింగయ్య,సురభి సైదులు, ఎరుకల లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి

## నివాళులర్పించిన కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

ఆత్మకూర్(ఎస్),20మార్చి,ప్రభాతవార్త:



సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలం తుమ్మల పెనుపాడు గ్రామానికి చెందిన యర్రగాని వెంకన్న అనే గీత కార్మికుడు శనివారం తాటి చెట్టుపైనుండి ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడటంతో తీవ్రగాయాలు అయ్యాయి.హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు.కాగా బుధవారం గ్రామంలో మృతుడు వెంకన్న మృతదేహాన్ని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు సందర్శించి,నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.వృత్తిపై ఆధారపడి జీవించే గీత కార్మికుడైన వెంకన్న కుటుంబానికి ప్రభుత్వం వెంటనే 10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.నివాళులర్పించినవారిలో తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు,ఉపాధ్యక్షులు అబ్బగాని భిక్షం,కమిటి సభ్యులు ,సోషల్ మీడియా కన్వీనర్ తండ రమేష్, ఆత్మకూర్ మండల అధ్యక్షులు నోముల వెంకన్న, పాల్గొన్నారు.

# నేడు మండల సర్వ సభ్యసమావేశం

పెన్‌పహాడ్, 20మార్చి,ప్రభాతవార్త:



నేడు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కారా ్యలయంలో మండల సర్వస ౕభ్య సమావేశం నిర్వ ఏ ాంచ నున్నట్లు ఎంపిడివో వెంక టేశ్వం ౕరావు బుధవారం తెలిఏ ాారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 11గ ంటలకు ఎంపిపి అధ్యక్షతన నిర్వహించే సర్వసభ్య సమావేశం ప్రారంభం అవుతుందని,ఈ సమావేశానికి మండల,క్షేత్ర స్థాయి అన్ని శాఖల అధికారులు, ఎంపిటిసిలు,ప్రత్యేక అధికారులు సకాలంలో హాజరు కావాలని అన్నారు. సమావేశంలో గత మూడు నెలల ప్రగతి భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని తెలియజేశారు.

# శాంతియుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఆత్మకూర్(ఎస్),20మార్చి,ప్రభాతవార్త:




శాంతియుత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డిఎస్పీ రవి అన్నారు. బుధవారం సమస్యాత్మక గ్రామాలైన ఆత్మకూరు(ఎస్), గట్టికల్,నెమ్మికల్ గ్రామాలలో పోలీస్ సిబ్బందితో కవాతు నిర్వహించారు.అనంతరం ఎన్నికల నియమావళిపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేవిదంగా సహకరించాలన్నారు.వాట్సప్, ఫేస్‌బుక్ గ్రూప్ అడ్మిన్‌లు జాగ్రత్తగా ఉండాలన్నారు. అభ్యంతరకర,అశ్లీలమైన,ఇతరుల మనోభావాలను కించపరిచేవిదంగా పోస్టులు చేసిన సభ్యుడితోపాటు గ్రూప్ అడ్మిన్‌పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సిఐ సురేందర్‌రెడ్డి, ఎస్ఐ సైదులు, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ ,సివిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల సాధన సమితి కేసు జూన్ 25 వాయిదా



రాజాపేట ప్రభాతవార్త:

రఘునాధపురం మండల సాధన కిమటీ 100వ రోజు రిలే దీక్ష సమయంలో పోలీసులు నమోదు చేసిన కేసుతో బుధవారం ఆలేరు కోర్టుకు 16 మంది సభ్యులు హాజరు కాగా తదుపరి విచారణ జూన్ 25 తేదీకి వాయిదా వేసినట్లు తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

## -చామకూర అమరేందర్ రెడ్డి

మోటకొండూరు, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఇక్కుర్తి గ్రామంలో ఇటీవల మరణించిన ఐలీ సుశీల వారి కుటుంబాన్ని బుధవారం మాజీ సర్పంచ్ చామకూర అమరేందర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఒర్స్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ మొగులయ్య, ఎస్ఎస్ఎల్ మండల ప్రెసిడెంట్ బోడ మహేష్, చామకూర అంజిరెడ్డి, బోడ రాము, అయిలీ భరత్, ఐడి నరేష్, సిహెచ్.మల్లేశం, దడిగా అంజయ్య, సీసా ఉపేందర్, చామకూర సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరనున్న మాజీ జెడ్పిటిసి జెల్ల బిక్షపతి గౌడ్

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన మాజీ బీఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు, పిఎసిఎస్ డైరెక్టర్ జెల్ల బిక్షపతి గౌడ్ తన అనుచర వర్గంతో మూడు రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయనున్నట్లు చెప్పారు.

# రేపు మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జాబ్ మేళా

మిర్యాలగూడ, మార్చి 20 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 22న జాబ్‌మేళా ఏర్పాటు చేసినట్లు కళాశాల చైర్మన్ ఎండి మహిమూద్‌అలీ, డైరెక్టర్ షహలాబూతుల్‌లు బుధవారం తెలిపారు. హైద్రాబాద్‌కు చెందిన హైకీ, 24/7 ఎఐ కంపెనీల అధ్వర్యంలో జరిగే ప్రాంగణ నియామకాలకు బిటెక్, డిగ్రీపూర్తి చేసిన నిరుద్యోగ అభ్యర్థులు తమ ధ్రువపత్రాలతో హాజరుకావాలని కోరారు. వివరాలకు సెల్: 8520959390ను సంప్రదించాలన్నారు.

# సజావుగా నామినేషన్ ప్రక్రియ నిర్వహణకు కట్టుదిట్టమైన ప్రణాళిక రూపొందించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వరగ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు కట్టుదిట్టమైన ప్రణాళిక రూపొందించాలని పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం తన ఆ్యంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి సంబంధిత అధికారులతో నామినేషన్ నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ ఏప్రిల్ 18న విడుదలవుతుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్‌ల స్వీకరణ, ఏప్రిల్ 26న నామినేషన్‌ల స్క్రూటినీ, ఏప్రిల్ 29లోపు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా చేసేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో చేయాల్సిన ఏర్పాట్లపై పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలని అన్నారు. నామినేషన్ ఫారంలు ఆన్‌లైన్‌లో, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రతి రోజూ వచ్చే నామినేషన్ వివరాలు నోటీస్ బోర్డుపై ప్రదర్శించాలని తెలిపారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద అవసరమైన భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సిసి కెమరాలు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో రామగుండం తహశీల్దార్ కుమారస్వామి, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# సిరిసిల్ల సందండి చేసిన రజకార్ల సినియూనిట్ సభ్యులు





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** సిరిసిల్ల పట్టణంలో రజకారుల సిని యూనిట్ బృందం బుధవారం సందండి చేసింది. చాకలి ఐలమ్మ విగ్రహానికి నటి ఇంద్రజ, ఖసీంరజ్వీ, సిని యూనిట్ బృందం పాలాభిషేకం చేశారు. అనంతరం పట్టణంలోని నాయకులు బృందం యూనిట్ సభ్యులను శాలువతో ఘనంగా శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొల్లి రాంమోహన్, అడేపు రవీందర్, నాయకులు తదితరలు పాల్గొన్నారు.

# ఎంపీ బండి కాన్వాయ్‌లో తనిఖీలు

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా సరిహద్దు ముస్తాబాద్ మండలం వెంకట్రావ్‌పల్లి చెక్ పోస్ట్ వద్ద సిద్దిపేట నుంచి ముస్తాబాద్ మండలంకు వస్తున్న కరీంనగర్ ఎంపీ, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ కాన్వాయ్‌లో ముస్తాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. అకాల వర్షానికి నష్టపోయిన పంటలను పరిశీలించి, రైతులను పరామర్శించేందుకు గాను ఆయన వచ్చిన సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఈ చెక్ పోస్టు వద్ద తనిఖీలు చేపట్టారు. ఎంపీ వెంట ఎస్సీ మోర్చ జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్.ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు రాణిరుద్రమ దేవి, జె.సంగప్పతోపాటు జిల్లా బిజెపి నాయకులుండగా, ఈ తనిఖీల్లో కానిస్టేబుల్ చంద్రశేఖర్, హోంగార్డ్ శంకర్, ఎఆర్ ఎస్ఐ సిరిసిల్ల రవీందర్ రావు, కానిస్టేబుల్ నవీన్, మిషన్ భగీరథ ఏఈ వినయ్, సెస్ జూనియర్ అసిస్టెంట్ అస్లాం ఉన్నారు.



# రామగుండం ఓ పేక మేడ సామ్రాజ్యం

**- నాయకుడే అప్రమత్తంగా ఉండాలి**

**- నమ్మిన నాయకున్ని మోసం చేయడం ఇక్కడ వెన్నతో పెట్టిన విద్య**

**- ఇది ఇక్కడి సమకాలీన రాజకీయ సారాంశం**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** అవసరమైతే నీరు లేని బావిలో నూకేస్తారు. నీరు లేని దగ్గర గొంతు పిసుకుతరు. అధికారం కోసం ఏదైనా చేస్తారు. ఇదంతా రోజూ రామగుండంలో జరుగుతున్న రాజకీయం. నాయకుడు ఎమ్మెల్యేగా గెలుపొందితే చాలు ఇక కప్పలు పది వేలు చేరు కదరా సుమతి అన్నట్లు టాప్ టూ బాటం చిన్న కార్యకర్తల దగ్గర నుంచి ఇక్కడ ప్రథమ పౌరుని వరకు క్యూ కడతారు. ఇక ఇదంతా ఇక పెద్ద మేడలా ఉంటుంది. ఎటువైపు నుంచి చూసిన గట్టిగానే కనిపిస్తుంది. ఏదైనా గాలి వస్తే అంటే రాజకీయంగా ఏదైనా గాలి తగిలితే ఇక అది ముందే పేక మేడ కదా అప్పటి వరకు ఉన్న ఉనికిని కూడా కొల్పోతుంది. ఆ మేడ నామ రూపం లేకుండా పోతుంది. ఇక నాయకుడు ఉన్న వారితోనే కాస్త ఉందని ఆలోచిస్తా అంటే కూడా సమజ్ కానివ్వరు. ఒక్కటే ఒత్తిడి ఆయన హైదరాబాద్‌కు పోతే హైదరాబాద్‌కు పోతరు ఈ రోజు కాదంటే రేపటి వరకు కూడా ఇక్కడ ఉండి కండువా కప్పుకోవాలని ఉంటారు. ఇందులో చిన్న స్థాయి ప్రజాప్రతినిధులు ఆ ప్రతినిధుల భర్తలు ఇలా అందరూ మొత్తం మీద కండువా కప్పుకొని ఇక రంగ ప్రవేశం చేస్తారు. ఇలాంటి వారందరితో గత అనుభవాలు స్పష్టంగా కనిపిస్తుంటాయి. ఉన్నన్ని రోజులుగా బాగానే ఉంటారు. ఏదైనా తేడా వస్తే మళ్లీ అందరూ ఇక్కడ క్యూ కట్టడం ఇదంతా ఇక్కడ షరా మామూలుగా ఉంటాయి. వీరందరికీ అభివృద్ధి అనే నినాదం ఉచితంగా వాడుకుంటారు. ఇంత కాలం లేని అభివృద్ధి ఈ నాలుగు రోజులలో చేస్తామని ప్రజలకు మరోసారి కుచ్చు టోపీ పెట్టినట్లే అని ఎవ్వరూ గ్రహించరు అనేది వారి భ్రమ. వాస్తవానికి కొందరిని నమ్మి ఎవరూ ఎన్ని పేర్లు ప్రతిపాదించిన చిన్న నాటి స్నేహితుడు అని కొందరిని నమ్మిన మాజీ ప్రజాప్రతినిధికి కొందరు కాదు చాలా మంది తగిన గుణ పాఠం చెప్పారు. అయితే ఇదంతా ఎప్పుడైనా ఎవరికైనా జరిగే అవకాశం ఉంది. అందుకోసం అగ్ర నాయకుడే అప్రమత్తంగా ఉండాలని పలువురు అనుభవజ్ఞులైన సీనియర్ నాయకులు, పరిశీలకులు భావిస్తున్నారు. ఇక్కడ ఒక బలమైన పరిణామం మనకు కనిపిస్తుంది. కొంత మంది జంప్ జలానీలకు ప్రస్తుత ప్రజాప్రతినిధి చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని అనిపిస్తుంది. గతంలో తనతో అంటి పెట్టుకొని ఉన్న కొందరు నాయకులు చోటా మోటా నాయకుల పట్ల కర్కోటకుడిగా వ్యవహరిస్తున్న తీరు చాలా మంది పరిశీలకులు కూడా మంచి నిర్ణయమే అని భావిస్తున్నారు. అయితే లోపలికి వచ్చిన వారి పట్ల కూడా సరైన సమయంలో సరైన నిర్ణయమే తీసుకుంటారని కూడా చర్చించుకుంటున్నారు. జరిగిన పరిణామాలను ఎదుర్కొనేందుకు ఎలాంటి వ్యూహాత్మకంగా ఉంటారని ప్రజలు కూడా అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



# సిఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర మినిమం వేజేస్ అడ్వైజరీ బోర్డు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, మొక్క అందజేసి సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర మినిమం వేజేస్ అడ్వైజరీ బోర్డు కార్పొరేషన్ చైర్మన్‌గా తనను నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. వారితోపాటు సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నర్సింహా రెడ్డి, సెంట్రల్ క్యాంపెనింగ్ ఇన్‌ఛార్జి వికాస్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# గవర్నర్ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు



**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ బుధవారం ప్రమాణస్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొని నూతన గవర్నర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# 50వేల రుపాయల కంటే ఎక్కువ తరలిస్తే సీజ్ చేయాలి

**- ఎఫ్ఎస్టీ,ఎస్ఎస్టి,వీఎస్టీలకు శిక్షణ - జిల్లా అదనపు కలెక్టర్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అధారాలు లేకుండా 50 వేల రుపాయాలు తీసుకెళ్తే సీజ్ చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి అధికారులకు అదేశించారు. బుధవారం జిల్లా సమీకృత కార్యాలయంలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, స్టాటిక్ సర్వెలెన్స్ టీమ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మద్యం, డబ్బు తీసుకెళ్లే వారు వాటికి సంబందించిన పత్రాలు అధారలు వెంట ఉంచుకోవాలని అన్నారు. గిఫ్ట్ ప్యాకులు, డబ్బులు, మద్యం సీజ్ చేసే క్రమంలో వీడియో తీయాలని సంబందిత అధికారులకు సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా అధికారులు బాధ్యతలు నిర్వహించాలని అదేశించారు. 10వేల విలువైన వస్తువులకు జీఎస్టి, సరైన బిల్లు లేకుంటే సీజ్ చేయాలని అన్నారు. విజల్ యాప్ వినియోగం పిర్యాదులు వస్తే ఎంత సమయంలో చేరుకోవాలి, ఎన్ని నిమిషాలలో క్లోజ్ చేయాలనే అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్‌డివో రాజేశ్వర్, నోడల్ అధికారి రఫి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న నిజామాబాద్ అడిషనల్ జడ్జీ

**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని బుధవారం నిజామాబాద్ కోర్టు అడిషనల్ జడ్జీ కనకదుర్గ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

